ప్రజాశక్తి
బుధవారం 2 ఏప్రిల్ 2025
8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

మార్క్‌ఫెడ్ మీనమేషాలు

- కొనుగోళ్లు లేక ఆందోళనలో మొక్కజొన్న రైతులు
- మైలవరం మార్కెట్ యార్డులో మధ్యదళారుల హవా

మైలవరం మార్కెట్ యార్డ్ లో ఆరబోసిన మొక్కజొన్నలు

ప్రజాశక్తి - మైలవరం : ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను సకాలంలో కొనుగోలు చేయాల్సిన మార్క్‌ఫెడ్ మీనమేషాలు లెక్కిస్తోంది. ప్రభుత్వ సంస్థల నుంచి కొనుగోలు ఊసే లేకపోవడంతో వ్యాపారుల ముసుగులో దళారులు అడ్డగోలు ధరలకు పంటలను అడుగుతున్నారు. వారి తీరుతో రోజుల వ్యవధిలోని ధరలు పడిపోవటంతో గిట్టుబాటు లేక రైతుల అయోమయంలో పడుతున్నారు. రోజుల తరబడి ఎదురుచూసినా కనికరివించేవారు లేక లబోదిబోమంటున్నారు. కల్లాల్లోనే పంటలను ఆరబోసుకుని రోజుల తరబడి ఎదురుచూస్తున్నారు.

కొనుగోలు చేయాల్సిన వారే...

పంట చేతికందే సమయానికి కొనుగోలు చేయాల్సిన మార్క్‌ఫెడ్ అధికారులు కనుచూపుమేరలో కనిపించడం లేదు. ఆర్‌బికెలు కేవలం పంట వివరాల నమోదుకే పరిమితమవడంతో మొక్కజొన్న విత్తనాల కొనుగోలులో ప్రైవేటు వ్యాపారుల హవా కొనసాగుతోంది. ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో వేల టన్నుల దిగుబడి మార్కెట్ యార్డులు, కలాల్లోనే ఉండిపోతోంది. మరోవైపు గత రెండు రోజుల నుంచి వాతావరణంలో మార్పులు రైతులను కంగారు పెట్టిస్తున్నాయి. మైలవరం నియోజకవర్గంలో గత ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువగా అన్నదాతలు మొక్కజొన్న సాగు చేపట్టారు. మైలవరం మండలంలో 1900 ఎకరాలు, ఇబ్రహీంపట్నం మండలంలో సుమారు 450 ఎకరాలు, (మిగతా 2లో)

మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలి

చెరుకూరి అర్జునరావు, కౌలు రైతు, అనంతవరం

దాదాపు 15 ఎకరాలకు పైగానే కౌలుకు తీసుకొని సాగు చేశాను. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువగా అడుగుతున్నారు. మైలవరం మార్కెట్ యార్డ్‌లో ఆరబోసి ఆరు రోజులైంది. బయట వ్యాపారులు తగ్గించి అడుగుతున్నారు. మార్కెట్ యార్డ్ వారు క్వింటాకు రూ.20 సెస్ కట్టాలని చెప్పటంతో కొనుగోలు చేయకుండా బయట వ్యాపారులు వెళ్లిపోతున్నారు. ప్రభుత్వమే మద్దతు ధర ఇచ్చి రైతుల నుండి కొనుగోలు చేస్తే బాగుంటుంది.

కొనుగోలు చేసిన వారే కట్టాలి

కె.శ్రీనివాస్, ఎఎంసి సెక్రటరీ, మైలవరం

మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్నలను కొనుగోలు చేయించాలంటే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. మొక్కజొన్నలను ఆరబోసుకోవటానికి రైతులకు పట్టాలు ఇస్తున్నాము. రైతుల నుండి సెస్ వసూలు చేయటం లేదు. రైతు నుండి ఎవరైతే బయట వ్యాపారులు కొనుగోలు చేస్తారో వారే సెస్ రూ.22.50 మార్కెట్ యార్డు వారికి కట్టాల్సి ఉంది. రైతులను ఇబ్బంది పెట్టటం లేదు. బయట వ్యాపారులు కావాలని మాపై చెబుతున్నారు.

ధర్నా చేస్తున్న సత్యబాబు, సూరిబాబు తదితరులు

పెంచిన విజయ పాల ధరలను ఉపసంహరించాలి

- ధర్నాలో సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు

వన్‌టౌన్ : కృష్ణా మిల్క్ యాజమాన్యం పెంచిన విజయ పాల ధరలను ఉపసంహరించుకోవాలని సిపిఎం విజయవాడ పశ్చిమ నగర కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. పాల ధరల పెంపును నిరసిస్తూ మంగళవారం చిట్టినగర్‌లోని మిల్క్ ప్రాజెక్ట్ వద్ద సిపిఎం ఆధ్వర్యాన నిరసన తెలిపారు. అనంతరం పాల ధరల పెంపుదల పట్టిక ప్రకటన కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ కృష్ణా మిల్క్ యాజమాన్యం పాలకు ప్రతి లీడర్‌పై రెండు రూపాయల చొప్పున, పాల ఉత్పత్తులపై రెండు నుంచి మూడు రూపాయల చొప్పున ప్రతి ఆరు నెలలకు ఒకసారి పాల ధరలు పెంచడం అన్యాయమన్నారు. అందరికీ పౌష్టికాహారం, ఆరోగ్యం, పేదరిక నిర్మూలన మాటలు తప్ప చేతల్లో లేదన్నారు. పసిపిల్లలు తాగే పాలు ధరలు కూడా విపరీతంగా పెంచడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని నియంత్రించకపోవడం సిగ్గుచేటన్నారు. కార్పొరేట్ కంపెనీల పెంచినట్లు సహకార సంఘంలోని విజయ డెయిరీ వారు పాల వినియోగదారులపై భారాలు (మిగతా 2లో)

మట్టి తింటున్నారు!

- యథేచ్ఛగా చెరువుల్లో మట్టి తవ్వకాలు
- తుమ్మ చెట్లు నరికివేత

ప్రజాశక్తి - జి.కొండూరు : "మాకు అడ్డు వచ్చేదెవరు, ఆపేదెవరు! ప్రకృతి వనరులను యథేచ్ఛగా తవ్వుకుంటాం అమ్ముకొని సొమ్ము చేసుకుంటాం. మట్టి తవ్వకాలకు ప్రభుత్వ అధికారుల నుంచి అనుమతి అవసరం లేదు" అన్నట్లుగా ఉంది జి.కొండూరు మండలం చెవుటూరు గ్రామంలో కొందరి మట్టి అక్రమార్కుల తీరు. అర్ధరాత్రి సమయాల్లో భారీ పొక్లయినర్లతో మట్టినితోడి అమ్ముకుంటున్న వ్యవహారం యథేచ్ఛగా సాగుతోంది. గ్రామస్తుల కథనం ప్రకారం... గ్రామంలో ఎవరికి మట్టి అవసరమైనా చాలు కుంటలు, చెరువులు, గుట్టలు ఇలా ఏదైనా అనువుగా ఉన్న ప్రాంతంలో తవ్వకాలు జరపటమే అక్రమార్కుల లక్ష్యంగా ఉంది. మట్టి కావాలని గ్రామస్తులు ఒక్క ఫోన్ చేస్తే అర్ధరాత్రి మిషన్ తీసుకొని వెళ్లి పదుల సంఖ్యలో ట్రాక్టర్లు పెట్టి మట్టి తవ్వకాలు చేస్తున్నారు. ఒక ట్రాక్టర్ ఒక్కో ట్రిప్పుకు రూ.600 గ్రామస్తుల నుంచి వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ఇలా అక్రమార్కులు తమ సొంత జేబులు నింపుకోవడం ద్వారా గ్రామ పంచాయతీకి రావాల్సిన ఆదాయానికి గండికొడుతున్నారు. చెవుటూరు గ్రామంలో ఈ తంతు గత కొన్నాళ్లుగా సాగుతోంది. చెవుటూరు గ్రామంలో మొత్తం నాలుగు చెరువులు ఉన్నాయి. ముచ్చవాని చెరువు, పేరంటాల చెరువు, మరో రెండు చిన్న చెరువులు. వీటితోపాటు నల్లకుంట సర్వేనెంబర్ 354/1 మరియు 2 లో 31.12 ఎకరాల భూమి రైతుల సాగులో ఉంది. కొంతమేర ఖాళీగా ఉంది. ఈ భూమిలో అక్రమ తవ్వకాలు జరుపుతున్నారు. ఈ మట్టిని ఇటుక బట్టీలకు అమ్ముతున్నారు. గ్రామంలో ప్రధానంగా ముచ్చవాని చెరువు సర్వేనెంబర్ 34 లో 52.10 సెంట్లలో ఈ చెరువు విస్తరించి ఉంది. ఈ చెరువులో అధిక భాగం తుమ్మ (మిగతా 2లో)

చెరువులో మట్టి తవ్విన, చింత చెట్లు నరికిన దృశ్యాలు

పింఛను సొమ్ముతో పరారీ

- వెల్ఫేర్ అసిస్టెంట్ నిర్వాకం
- మరో పద్ధతిలో ఎంపిడిఒ పంపిణీ

ప్రజాశక్తి - కంచికచర్ల : లబ్ధిదారులకు అందజేయాల్సిన రూ.7.50 లక్షల పింఛను సొమ్ముతో వెల్ఫేర్ అసిస్టెంట్ పరారు కావడం పింఛనుదారుల్లో ఆందోళన కలిగించింది. మండల కేంద్రమైన కంచికచర్లలో మంగళవారం ఉదయాన్నే కంచికచర్ల సచివాలయం 3 పరిధిలో వద్దులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉంది. కానీ ఉదయం ఎనిమిది గంటలైనా పెన్షన్ల పంపిణీ ప్రారంభం కాలేదు. ఇక్కడ పెన్షన్ పంపిణీ చేయాల్సిన వెల్ఫేర్ అసిస్టెంట్ తోట తరుణ్ కుమార్ ఫీల్డ్ లోకి వెళ్లలేదు. తరుణ్ కుమార్‌కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో తరుణ్‌కుమార్ సామాజిక పింఛన్ల సొమ్ము రూ.7.50 లక్షలతో పరారైనట్లు భావించిన అధికారులు అతని కోసం గాలింపు ప్రారంభించారు. తరుణ్ కుమార్ వెల్ఫేర్ అసిస్టెంట్‌గా గత ఏడాది జూలైలో ఇక్కడికి బదిలీపై వచ్చాడు. ఆయన స్వగ్రామం గంపలగూడెం మండలం పెనుగొలనులో సంప్రదించగా, కంచికచర్ల బయలుదేరి వెళ్లాడని అతని తండ్రి నుంచి సమాధానం వచ్చింది. కానీ కంచికచర్ల చేరలేదు. తరుణ్‌కుమార్ గతంలో కూడా గంపలగూడెం మండలం నెమలి(మిగతా 2లో)

రూ.252 కోట్ల పన్నులు వసూలు

ఆస్తి పన్ను రూ.189 కోట్లు

విఎంసి ఇన్చార్జి కమిషనర్ చంద్రశేఖర్ వెల్లడి

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరంలో గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.252 కోట్ల మేర పన్నులు వసూలైనట్లు ఇన్‌చార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 –25 ఆర్థిక సంవత్సరానికిగాను ఆస్తి పన్ను, నీటి చార్జీలు, డ్రైనేజ్ చార్జీలు మొత్తం కలిసి రూ.252 కోట్లు వసూలు చేసినట్లు తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం 20 శాతం పన్నులు అధికంగా వసూలు చేశామని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను రూ.160 కోట్లు, నీటి ఛార్జీలు రూ.34 కోట్లు, డ్రైనేజీ చార్జీలు రూ.15 కోట్లు వసూలు కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను రూ.189 కోట్లు, నీటి చార్జీలు రూ.44 కోట్లు, డ్రైనేజీ చార్జీలు రూ.19 కోట్లు, మొత్తం కలిపి రూ.252 కోట్లు వసూలయ్యాయని ఇంచార్జ్ కమిషనర్ వెల్లడించారు. పన్నులు సకాలంలో చెల్లించి, నగరాభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఎపిఎంసి నిబంధనలు పాటించాలి

మంత్రి సత్యకుమార్

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : వైద్యులు నైతిక విలువలకు కట్టుబడి పనిచేయాలని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఎన్టీయార్ హెల్త్ యూనివర్సిటీలో ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం, పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం మంగళవారం వేడుకగా జరిగింది. ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎపి మెడికల్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ జి. సుజాత, డాక్టర్ కె. వెంకట సుబ్బనాయుడు, డాక్టర్ డి.శ్రీహరి, డాక్టర్ స్వర్ణ గీత, డాక్టర్ ఎస్. కేశవరావు బాబు, డాక్టర్ సి.మల్లేశ్వరీ చేత మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వైద్యుల రిజిస్ట్రేషన్, రెన్యూవల్స్‌లో నేషనల్ మెడికల్ కౌన్సిల్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. వైద్యులు తమ సర్టిఫికెట్లను ప్రతి ఐదేళ్లకు ఒకసారి రెన్యూవల్ చేయించుకోవాలన్నారు. పవిత్రమైన వైద్య వృత్తిని స్వీకరించిన నాడు చేసిన ప్రమాణం ప్రకారం వైద్యులు నడుచుకోవాలని వైద్యులకు మంత్రి సూచించారు. నేటి కాలంలో సిజేరియన్ ఆపరేషన్లు పెరిగిపోయాయని, అందుబాటులోకి వస్తున్న కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకుని నార్మల్ డెలివరీలు జరిగేలా వైద్యం అందించాలన్నారు. ఏపీఎంసీలో మొత్తం 23 మంది సభ్యులు ఉంటారని, నలుగురు ఎక్స్ అఫిషియో మెంబర్లు, 13 ఎలక్టెడ్ మెంబర్లను ఎన్నుకోవాల్సి ఉందన్నారు. మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ల ఎన్నిక కూడా జరగాల్సి ఉందన్నారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ గోగినేని సుజాత, డాక్టర్ కాల్వకొల్లు వెంకట సుబ్బ నాయుడు, డాక్టర్ దుగ్గమాటి శ్రీహరిరావు, డాక్టర్ స్వర్ణ గీత, డాక్టర్ ఎస్. కేశవరావుబాబు, డాక్టర్ చుండూరి మల్లీశ్వరి లను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఇన్ చార్జి వైస్ ఛాన్సలర్ డి.ఎస్.వి.ఎల్. నరసింహం, ఏపీఎంసీ రిజిస్ట్రార్ రమేష్ రెడ్డి, ఎన్టీయర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రాధికా రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - వత్సవాయి : అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న కొందరికి మంజూరైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. 18లక్షల, 33 వేల, 556 రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. పెనుగంచిప్రోలు గ్రామంలో ఆర్‌కె ఫంక్షన్ హాల్‌లో లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల టిడిపి అధ్యక్షులు చింతల సీతారామయ్య, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఫంక్షన్లలో మిగిలిపోయిన ఆహారం సేకరించి పంపిణీ

విజయవాడ : ఏదైనా ఫంక్షన్లలో ఆహారం మిగిలినప్పుడు 9391188888 సెల్ నెంబరుకు ఫోన్ చేయగానే 'ఆపద్బాంధవులు ట్రస్ట్' సంస్థ చైర్మన్ కల్లూరి శ్రావణ్ కుమార్ ఆ ఆహారాన్ని సేకరించి అభాగ్యుల ఆకలి తీరుస్తున్నారు. మంగళవారం ప్రారంభ కార్యక్రమాన్ని విజయవాడ చిట్టినగర్ గుహల సమీపంలో, ప్రభుత్వ పాత ఆస్పత్రి పరిసర ప్రాంతాల్లో పేదలకు ఆహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

డాక్యుమెంట్స్ పోయినవి

కృష్ణాజిల్లా, అవనిగడ్డ టౌన్, డోర్ నెం.3-20 నివాసితులైన బచ్చు సురేష్ బాబు S/o బచ్చు నరసింహారావు కు సంబంధించిన పోరంకి గ్రామం, సర్వే నంబర్-451/1 లోని 149.5 చదరపు గజాల లోని ఖాళీ స్థలానికి సంబంధించిన డాక్యుమెంటు నెంబర్.3379/2005 మరియు లింక్ డాక్యుమెంట్ నెంబర్.1779/2001 గల డాక్యుమెంట్స్ మార్చి 29 2025 న బైక్ పై వెళుతుండగా మచిలీపట్నం లోని లక్ష్మీ టాకీస్ సెంటర్ వద్ద పోయినవి. దొరికిన వారు ఈ అడ్రస్ కు తెలియజేయగలరు.

బచ్చు సురేష్ బాబు
డోర్ నెం.3-20,
అవనిగడ్డ టౌన్, కృష్ణా జిల్లా
ఫోన్ నెంబర్ .9346863940.

మొదటిపేజీ తరువాయి

ఎమ్‌డికి వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నేతలు

పెంచిన విజయ పాల ధరలను ఉపసంహరించాలి

వేయడం సరికాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంఘాలపై విధించిన జిఎస్‌టిని రద్దు చేయడం ద్వారా, విద్యుత్ ఛార్జీల భారాలను రద్దు చేయడం ద్వారా సహకార సంఘాల వ్యవస్థను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం కృష్ణా మిల్క్ యాజమాన్యం వారు పాడి రైతులు వినియోగదారుల తోడ్పాటుతో ప్రభుత్వాలపై ఒత్తిడి చేయాలని విజ్ఞప్తి చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం పాల ధరల పెంపును నివారించి ప్రజలకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ధర్నా అనంతరం మేనేజింగ్ డైరెక్టర్‌కు సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కే.సూరిబాబు, నగర కమిటీ సభ్యులు కే.వెంకటరత్నం, జి.వెంకట్రావు, ఎస్.సుబ్బారెడ్డి, ఎండి మస్తాన్, జి.బాల దుర్గారావు, సూరా శీను, సిహెచ్.దాసు, ఇ.సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పింఛను సొమ్ముతో పరారీ

గ్రామంలో పెన్షన్ సొమ్ముతో పరారై సస్పెండ్ అయ్యాడు.
మరో పద్ధతిలో పింఛనుదారులకు సొమ్ము పంపిణీ

కంచికచర్ల ఎంపిడిఒ బి.ఎం.లక్ష్మీ కుమారి చొరవ తీసుకుని పింఛనుదారులకు ఇబ్బందులు కలగకుండా మరో పద్ధతిలో డబ్బుని సమకూర్చి పింఛన్లు పంపిణీ ప్రారంభించారు. సచివాలయం-3 పరిధిలో 100 మందికి రూ.4.58 లక్షల పంపిణీ చేయాల్సి ఉంది. ఇదే సచివాలయం పరిధిలో మరో వెటర్నరీ అసిస్టెంట్ రూ.2.92 లక్షల పంపిణీ చేయాల్సి ఉంది. మార్చి 29న ఈ మొత్తాన్ని డ్రా చేసిన వెటర్నరీ అసిస్టెంట్ వేరే కారణాల వల్ల ఆసొమ్మును కూడా తరుణ్ కుమార్ వద్దనే ఉంచాడు. దీంతో వెరసి రూ.7.50 లక్షలతో తరుణ్ కుమార్ పరారైనట్లుగా నిర్ధారించుకొన్న ఎంపిడిఒ లక్ష్మీ కుమారి సంబంధిత ఉన్నతాధికారులకు ఈ విషయం తెలియజేశారు. కంచికచర్ల పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు.

మార్క్‌ఫెడ్ మీనమేషాలు

జి కొండూరు మండలంలో 1800 ఎకరాలు, రెడ్డిగూడెం మండలంలో 700 ఎకరాలలో సాగు చేపట్టినట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే పంట దిగుబడులు ప్రారంభమవుగా, గడిచిన మూడు వారాలుగా చేలల్లో కంకులు విరిచి విత్తనాల నూర్పిడి చేస్తున్నారు.

ఏదీ మద్దతు ధర ?

వాస్తవానికి ప్రతి పంటను ప్రభుత్వం వ్యవసాయ శాఖ పరిధిలోని ఆర్‌బికెల్లో ఈ క్రాప్ట్ ద్వారా నమోదు చేయిస్తోంది. ఈ వివరాలతో ప్రతి పంటకు మద్దతు ధర ఇచ్చి గ్రామాల్లో కొనుగోలు చేస్తామన్న హామీ మొక్కజొన్నల విషయంలో అమలు కావడం లేదు. మరోవైపు గత రెండు వారాల నుంచి పంట దిగుబడి సాధించిన రైతులు ఆరబెట్టుకోవడానికి మార్కెట్ యార్డుకు తెస్తున్నారు .ప్రభుత్వం కొనుగోలు చేపట్టకపోవడంతో స్థానిక వ్యాపారులే కొద్ది మొత్తంలో కొనుగోలు చేస్తున్నారని అన్నదాతలు చెబుతున్నారు. ప్రస్తుతం మధ్య దళారులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువకు అడుగుతున్నారని రైతులు వాపోతున్నారు.

సెస్ రూపంలో వసూలు...

మధ్య దళారులు అడపదడపా మార్కెట్ యార్డులో ఆరబోసిన మొక్కజొన్నలను కొనుగోలు చేసినా రైతులు క్వింటాకు రూ.20 సెస్ మార్కెట్ యార్డు వారికి కట్టాల్సి ఉంది. రైతు నుండి కొనుగోలు చేసిన ప్రైవేట్ వ్యాపారస్తుడు కట్టాల్సి వస్తే క్వింటాకు రూ.20 రైతుకు తగ్గించి కొనుగోలు చేస్తున్నాడు. దీంతో రైతు కొనుగోలు దగ్గర కూడా దగా పడుతున్నాడు. కొంతమంది రైతులు తాము సెస్ కట్టబోమని చెప్పటంతో దళారులు కొనుగోలు చేయకుండా వెళ్లిపోతున్నారు. దీంతో రోజుల తరబడి రైతులు పడిగాపులు పడాల్సి వస్తోంది.

పెరిగిన పెట్టుబడి.. తగ్గిన దిగుబడి...

గత ఏడాది కంటే ఈ ఏడాది దిగుబడి తగ్గిందని రైతులు చెబుతున్నారు. ఎకరానికి మూడు ప్యాకెట్లు విత్తనాలు నాటాల్చి ఉండగా, ఒక్కో ప్యాకెట్ రూ.2 వేలు, దుక్కికి రూ.7 వేలు, గడ్డి మందు, పై మందులకు రూ.20 వేలు, నీటి తడులకు రూ.7 వేలు, వ్యవసాయ కార్మికులకు రూ.3,500, కోత మిషన్‌కు రూ.4,500, రవాణాకు రూ.2 వేలు, ఎకరానికి కౌలు రూ.30 వేలు ఖర్చవుతోందని రైతులు చెబుతున్నారు. విత్తనం నాటిన దగ్గర నుంచి 3 నుండి 4 నెలల మధ్య పంట దిగుబడి వస్తుందని, వాతావరణం బాగుంటే ఎకరానికి 35 నుండి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని అంటున్నారు. ఈఏడాది పెట్టుబడులు పెరిగాయని, దిగుబడి తగ్గిందని రైతులు చెబుతున్నారు.

'మట్టి' తింటున్నారు!

చెట్లతో నిండి ఉంటుంది. ఎళ్ల నాటి చెట్లు కావడంతో ఎత్తుగా ఏపుగా విస్తరించి ఉంటాయి. అక్రమ మట్టి తవ్వకాలు జరిగే సమయంలో ఈ చెట్లు అడ్డొస్తే తొలగించేస్తున్నారు. లేదా చెట్టు చుట్టుపక్కల తవ్వకాలు జరుపుతున్నారు. దీంతో చెట్ల వేళ్లు బయటపడి కొంతకాలానికి కూలిపోతున్నాయి. అక్రమార్కులు మట్టి తోలే సమయంలో ఏవైనా చెట్లు కూలితే.. వాటిని స్థానికంగా ఇటుక బట్టీలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం. ఈ చెరువులపై అధికారులు నిఘా ఉంచడం లేదు. లేకపోతే వారికి తెలిసే ఈ తంతు కొనసాగుతుందో ప్రశ్నార్థకంగా ఉంది. 2002లో వచ్చిన నీరు భూమి చెట్ల చట్టం (వాల్టా చట్టం) ప్రకారం ఇలా చెట్లను నరకడం నేరం. వీటిని నియంత్రించేందుకే ఈ చట్టం అమలులో ఉంది. అయినా తమకు సంబంధం లేదన్న రీతిలో చెవుటూరు గ్రామంలో తంతు కొనసాగుతోంది. గ్రామ శివారులోని నల్లకుంట సర్వే నెంబర్ 354/1, 2 కు ఆనుకొని ఇటుక బట్టీలు నడుపుతున్నారు. ఈ బట్టీల్లో ఎప్పుడు మట్టి అవసరమైనా ఎటువంటి అనుమతులు పొందకుండా అర్ధరాత్రిలో నల్లకుంట నుంచి మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. దీంతో పంచాయతీకి రావాల్సిన ఆదాయం అక్రమార్కుల జేబులోకి వెళుతోంది. అక్రమ మట్టి తవ్వకాలపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి భారీ పొక్లయినర్లతో మట్టిని తవ్వి తరలిస్తున్నా రెవెన్యూ యంత్రాంగం ఏం చేస్తోందని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి చెరువుల్లోని మట్టిని అక్రమంగా తవ్వకుండా, తుమ్మ చెట్లను నరకకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, వేకనూరు

అవనిగడ్డ మండలం, కృష్ణాజిల్లా

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. /2025 — **తేది : 01-04-2025**

కృష్ణాజిల్లా, అవనిగడ్డ మండలం, వేకనూరు గ్రామపంచాయతీకి ఈ దిగువ తెలిపిన కాంట్రాక్టు లేబరు పద్ధతిపైది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు ఒక సంవత్సరం కాలం పనిచేయుటకు ది. 4-04-2025వ తేదీన ఉదయం 11-30 గం.లకు సీల్డు టెండర్లు కార్యదర్శి గాని, వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడి అదేరోజు గం.12-00లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. టెండర్లు దాఖలు చేయదలచిన వారు టెండరు తేదీకి ఒక రోజు ముందుగానే టెండరు షెడ్యూలు ఫీజు రూ.50/-లు చెల్లించి షెడ్యూలు పొందవలెను. ఇతర వివరాలకు కార్యాలయం పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవలెను.

వ.నెం.	పని వివరములు	టెండరు ధరావత్తు
1.	గ్రామపంచాయతీ ఏరియాలో రక్షిత మంచినీటి మోటార్ ఆపరేటర్ పనికి(4)	రూ.1000/-లు
2.	గ్రామపంచాయతీ ఏరియాలో వీధి దీపముల రిపేరు పనికి (1)	రూ.1000/-లు
3.	గ్రామపంచాయతీ ఏరియాలో స్వీపర్ పనికి (2)	రూ.1000/-లు

పంచాయతీ కార్యదర్శి నోట్ :
1) కాంట్రాక్ట్ లేబరు తనకు అప్పగించిన పనిని మొదలు పెట్టకపోయినా, పని మధ్యలో మానివేసినా తాను చెల్లించిన డిపాజిట్ తిరిగి చెల్లించబడదు.
2) సీల్డ్ టెండర్లు ఆమోదించుట లేదా తిరస్కరించుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
3) టెండరు దాఖలు చేయువారు గ్రామపంచాయతీవారు విధించు షరతులకు లోబడి టెండరు దాఖలు చేయవలెను.
4) గతంలో పంచాయతీ నందు పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
5) గ్రామపంచాయతీ నిధులను బట్టి పేమెంటు చేయబడును.

సం/- రాజనాల శివనాగ ఫణీంద్ర
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, వేకనూరు

సం/- తుంగల శ్రీలక్ష్మీ
సర్పంచ్,
గ్రామపంచాయతీ, వేకనూరు

గ్రామపంచాయతీ కార్యాలయం, తుంగలవారిపాలెం

అవనిగడ్డ మండలం, కృష్ణాజిల్లా

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. /2025 — **తేది : 01-04-2025**

కృష్ణాజిల్లా, అవనిగడ్డ మండలం, తుంగలవారిపాలెం గ్రామపంచాయతీకి ఈ దిగువ తెలిపిన కాంట్రాక్టు లేబరు పద్ధతిపైది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు ఒక సంవత్సరం కాలం పనిచేయుటకు ది. 05-04-2025వ తేదీన ఉదయం 11-30 గం.లకు సీల్డు టెండర్లు కార్యదర్శి గాని, వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడి అదేరోజు గం.12-00లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. టెండర్లు దాఖలు చేయదలచిన వారు టెండరు తేదీకి ఒక రోజు ముందుగానే టెండరు షెడ్యూలు ఫీజు రూ.50/-లు చెల్లించి షెడ్యూలు పొందవలెను. ఇతర వివరాలకు కార్యాలయం పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవలెను.

వ.నెం.	పని వివరములు	టెండరు ధరావత్తు
1.	గ్రామపంచాయతీ ఏరియాలో రక్షిత మంచినీటి మోటార్ ఆపరేటర్ పనికి(1)	రూ.1000/-లు
2.	గ్రామపంచాయతీ ఏరియాలో వీధి దీపముల రిపేరు పనికి (1)	రూ.1000/-లు
3.	గ్రామపంచాయతీ ఏరియాలో స్వీపర్ పనికి (2)	రూ.1000/-లు

పంచాయతీ కార్యదర్శి నోట్ :
1) కాంట్రాక్ట్ లేబరు తనకు అప్పగించిన పనిని మొదలు పెట్టకపోయినా, పని మధ్యలో మానివేసినా తాను చెల్లించిన డిపాజిట్ తిరిగి చెల్లించబడదు.
2) సీల్డ్ టెండర్లు ఆమోదించుట లేదా తిరస్కరించుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
3) టెండరు దాఖలు చేయువారు గ్రామపంచాయతీవారు విధించు షరతులకు లోబడి టెండరు దాఖలు చేయవలెను.
4) గతంలో పంచాయతీ నందు పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
5) గ్రామపంచాయతీ నిధులను బట్టి పేమెంటు చేయబడును.

సం/- రాజనాల శివనాగ ఫణీంద్ర
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, తుంగలవారిపాలెం

సం/- తుంగల వాసుదేవరాజు
సర్పంచ్,
గ్రామపంచాయతీ, తుంగలవారిపాలెం

పింఛన్లు అందజేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

పేదరికం లేని రాష్ట్రమే లక్ష్యం

పింఛన్ల పంపిణీలో మంత్రి కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం మచిలీపట్నం 47వ డివిజన్ ఈడేపల్లిలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పేదలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందనడానికి పెన్షన్ల పంపిణీయే నిదర్శనం అన్నారు. ఒక వైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరో వైపు అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నమన్నారు. స్వయం ఉపాధి ద్వారా యువతకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. వచ్చే మే నెలలో కొత్త పింఛన్లు మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఈడేపల్లికి చెందిన వుయ్యూరు వీరభద్రరావును మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు ఆత్మీయంగా పరామర్శించారు. ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. రెండు నెలలకు సంబంధించి రూ.30 వేల పెన్షన్ మొత్తాన్ని మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ కౌన్సిలర్ పల్లిపాటి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. **హనుమాన్ జంక్షన్ (గన్నవరం):** బాపులపాడు మండలం దంటగుంట్ల గ్రామంలో మంగళవారం సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి పింఛన్లు పంపిణీ చేశారు. **గుడ్లవల్లేరు:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మండలంలో 94. 67 శాతం మంగళవారం పంపిణీ చేసినట్లు ఎంపీడీవో టీ విజయ సారథి తెలిపారు. అలాగే ఎనిమిది మందికి వితంతు పింఛన్‌ను గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పొట్లూరి రవికుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాపరాల బాలాజీ పాల్గొన్నారు. **ఉయ్యూరు:** మండలంలో మంగళవారం 5622 మంది లబ్ధిదారులకు 5447 మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో జి ఎస్ వి శేషగిరిరావు తెలిపారు. మిగిలిన లబ్ధిదారులకు బుధవారం ఫించన్ ఇంటి వద్దనే ఫెన్షన్లు యిస్తారని ఫించన దార్లు ఇంటి వద్ద అందుబాటులో ఉండాలని కోరారు. **గుడివాడ :** స్థానిక 11వ వార్డులో నూతనంగా మంజూరైన ఎన్‌టీఆర్ భరోసా పింఛనలను టిడిపి నాయకులు సయ్యద్ జబీన్, సయ్యద్ గఫర్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పట్టపు చిన్న, అస్మా తదితరులు పాల్గొన్నారు. 36వ వార్డు నాగవరప్పాడులో టిడిపి నాయకులు మెరుగుమాల బ్రహ్మయ్య, దాసరి సురేష్, అడ్మిన్ సెక్రటరీ ప్రసన్నవల్లి పాల్గొన్నారు. **కంకిపాడు:** పునాదిపాడులో పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.అనూష,మండల అధ్యక్షులు నేరుసు రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ : ప్రస్తుత వేసవి సీజన్లో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మెల్యే రాము అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని టిడిపి నాయకులు వేనిగండ్ల రామకృష్ణ(నాని) అన్నారు. మంగళవారం నందివాడ మండలంలోని పోలాసివారి పాలెంలో గాదిరాజు వెంకటరామరాజు జ్ఞాపకార్థం

ఆయన కుమారులు నాగరాజు, రామకృష్ణ రాజు, కోటిపల్లి ధర్మరాజు, తేరా బత్తుల పోతురాజు సంపూర్ణమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు చిన్న సుబ్బరాజుల విత్తరణతో నూతనంగా ఏర్పాటు చేసిన సురక్షిత త్రాగునీటి ఆర్వో వాటర్ ప్లాంట్‌ను మండల నేతలతో కలిసి టిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ (నాని) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగాల రాధాకృష్ణ, డిసి ఛైర్మన్ యార్లగడ్డ రవి, టిడిపి నాయకులు చేకూరి జగన్‌మోహనరావు, అందుగుల యేసుపాదం, చింత కమలయ్య, మద్దాల రాజేష్, గొల్లపల్లి నాగబాబు, రామకూరి, సాల్మన్‌రాజ్, బండి సుబ్రమణ్యం, పండ్రినాథ్ పాల్గొన్నారు.

వేధింపులకు బెదరం...

జగన్‌తోనే పయనం

మాజీ మంత్రి పేర్ని నాని

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రతిపక్ష నాయకులపై ప్రతీకారానికి అస్త్రంగా వాడుకుంటున్న కూటమి ప్రభుత్వం ఎంత బెదిరించినా భయపెట్టినా లొంగేది లేదని మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు పేర్ని నాని పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను, తన భార్య, కుమారుడు ఏ తప్పు చేయబోయినప్పటికీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు కవ్వింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. గత డిసెంబర్లో తమ కుటుంబ సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసిన ప్రభుత్వం కోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలని చూసిందన్నారు. అవసరమైతే జైలుకైనా వెళ్తామని, తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటామని, కడవరకు జగన్‌తోనే ప్రయాణిస్తామని స్పష్టం చేశారు. పౌరసరఫరాల శాఖలో భార్య జయ సుధ పేరట ఉన్న గోదాములో జరిగిన నష్టానికి రెట్టింపు నష్టపరిహారం చెల్లించినప్పటికీ తమ కుటుంబంపై క్రిమినల్ కేసు నమోదు చేయడంలో చూపించిన ఉత్సాహం కాకినాడ పోర్టులో వేల టన్నుల బియ్యాన్ని పట్టుకుని సీజ్ ద షిప్ అంటూ ప్రగల్భాలు కలిపిన సంఘటనలో క్రిమినల్ కేసులు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఇక్కడి మంత్రి, కూటమి నేతలంతా కలిసి తమ కుటుంబంపై కక్ష సాధించడం మానుకుని ప్రజలకు సేవ చేయడంపై దృష్టి పెట్టాన్నారు.

నాగలక్ష్మికి నివాళి

పాడె మోసిన ఆశా వర్కర్స్ యూనియన్ నేతలు

ప్రజాశక్తి-గన్నవరం: ముస్తాబాద్‌కు చెందిన ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఎర్రగుంట్ల నాగలక్ష్మి అంత్యక్రియలు మంగళవారం ముగిశాయి. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ధనశ్రీ, ఉపాధ్యక్షురాలు స్వరూపరాణిలు శ్మశానం వరకు పాడెను మోసారు. తొలుత సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, నాయకులు టీవీ లక్ష్మణస్వామి, అనుమోలు వెంకటేశ్వరరావు, మాతంగి ఆంజనేయులు, నల్లి ఆంజనేయులు, పోలినాయుడు, పిల్లి మహేష్, అజ్మీర వెంకటేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు, ఐద్వా నాయకులు కళ్లం సరస్వతి, స్వరూప రాణి, పద్మ, ప్రజా నాట్యమండలి నాయకులు జగన్, కొండబాబు, కవి, రామినేని రవి బాబు, త్రిమూర్తులు, నార్ని వెంకటరావు, బుద్ధవరం సర్పంచి బడుగు బాలమ్మ తదితరులు నాగలక్ష్మి భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో నరసింహారావు మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలపై గ్రామంలో జరిగిన అనేక ఉద్యమాల్లో నాగలక్ష్మి ముందు పీటన పాల్గొనే వారని గుర్తు చేశారు. మహిళా సమస్యలపై, ఆశ వర్కర్ల సమస్యలపై పోరాడారని చెప్పారు.

పాడె మోస్తున్న ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనశ్రీ, ఉపాధ్యక్షురాలు స్వరూపరాణి

నాగలక్ష్మికి నివాళులర్పిస్తున్న నాయకులు

'పేదలకు మెరుగైన వైద్యం అందించాలి'

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

వైద్య చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రులకు వచ్చే పేదల పట్ల సహృదయంతో వ్యవహరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్యులను కోరారు.డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంపై వచ్చిన ఫిర్యాదులపై మంగళవారం ఆయన కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో జిల్లా క్రమశిక్షణా కమిటీ (డిస్ట్రిక్ట్ డిసిప్లినరీ కమిటీ) సంబంధిత వైద్య అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఉద్దేశించిన డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం లక్ష్యం మేరకు ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పేషంట్లకు బిల్లుల భారం లేకుండా పూర్తి నగదురహిత వైద్యం అందించేలా ఆసుపత్రి యాజమాన్యం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శర్మిష్ఠ, డీసీహెచ్ఎస్ డాక్టర్ ఎం జయకుమార్, జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవ సమన్వయ అధికారి డాక్టర్ ఎస్ వి సతీష్, కమిటీ సభ్యులు డాక్టర్ కేశవకృష్ణ, పలు ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని చినగొన్నూరు, కూరాడ గ్రామాలలో ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం కింద పనులను ఆ గ్రామాల సర్పంచ్లు కోటప్రోలు నాగు, జున్ను లక్ష్మి రాణి కొబ్బరికాయ కొట్టి పనులు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి కూలీలు ఉన్నారు.

డిగ్రీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఉయ్యూరు స్థానిక ఏజి అండ్ ఎస్ జి సిద్ధార్థ డిగ్రీ కళాశాల నందు స్పీకింగ్ ట్రీ సంస్థ, కళాశాల కెరీర్ గైడెన్స్ మరియు ప్లేస్మెంట్స్ సంయుక్తంగా విద్యార్థులకు మంగళవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలకు 120 మంది అభ్యర్థులు హాజరు కాగా 35 మందిని ఎంపిక చేసినట్లు కెరీర్ గైడెన్స్ మరియు ప్లేసిమెంట్ సర్వీస్ సెల్ కన్వీనర్ సి.హెచ్ అనిల్ కుమార్, డాక్టర్ వి.ఎన్.వి. కిషోర్, ఎ.ఎన్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకింగ్ ట్రీ సంస్థ అకాడమిక్ డైరెక్టర్ వై. సాయికృష్ణ మాట్లాడుతూ వివిధ భాష నేపథ్యాల వ్యక్తుల మధ్య కమ్యూనికేషన్ కు సాధారణ భాషగా ఉపయోగపడుతుందని, వ్యాపారం, విద్య, ప్రయాణం లలో ఇంగ్లీష్ వ్యక్తులకు కనెక్ట్ అవ్వడానికి సహాయపడుతుందని తెలిపారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనర్ స్పీకింగ్ ట్రీ సంస్థ ఎస్. సంతోష్, ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ ఇంచార్జి జి. మురళీ కృష్ణ మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శివనాథ్, ప్రత్యేక అధికారి కె. సత్యనారాయణ ఎంపిక అయిన విద్యార్థులను అభినందించారు.

కారు ధ్వంసం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డకు చెందిన వైసిపి యువనేత బడే గౌతమ్ కారును గుర్తుతెలియని వాహనం ఢీకొన్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం రాత్రి ఇంటిముందు నిలిపించిన మహేంద్ర కారు ప్రమాదానికి గురైన సంఘటన చోటుచేసుకుంది. కారును పార్కు చేసిన ఉంచిన సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదంలో ఆయన వాహనం ధ్వంసమైంది. ఈ సంఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు.

పశువులకు నీటి తొట్టెలు ఏర్పాటు

ప్రజాశక్తి-ఉంగుటూరు: వేసవిలో పశువుల దాహార్తిని తీర్చేందుకు గ్రామీణ ప్రాంతాల్లో నీటి తొట్లు ఏర్పాటు చేస్తున్నామని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ అన్నారు. మండలంలోని మానికొండ గ్రామంలో మంగళవారం పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమీషనర్ ఎం క్రిష్ణతేజ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం డైరెక్టర్ వికె షణ్ముఖ్ కుమార్, జిల్లా కలెక్టర్ డికె బాలాజీ తదితరుల తో కలిసి పశువుల తాగు నీటి తొట్ల నిర్మాణం నకు భూమి పూజ, సిసీ రోడ్ల ప్రారంభోత్సవం కార్యక్రమం లో పాల్గొన్న శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ వేసవి లో పశువుల దాహార్తిని తీర్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పదిహేను వేల తాగునీటి తొట్టెలను నిర్మించేందుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని ప్రభుత్వ ఆదేశాలు అమలు లో బాగంగా ఈ నెల ఏప్రిల్ 15

నాటికి నిర్మాణం లను పూర్తి చేసే విధంగా కార్యాచరణ ప్రణాళిక లు సిద్ధం చేశామని అన్నారు. దీనిలో బాగంగా మానికొండ గ్రామ పంచాయతీ పరిధిలో గల రెండు ప్రాంతాల్లో పశువుల తాగు నీటి తొట్లు నిర్మించేందుకు ఈ భూమి పూజా కార్యక్రమం చేశామని అన్నారు. రానున్న వారం రోజుల్లో వాటి నిర్మాణాలను పూర్తి చేసి నీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డివిజన్ ఆర్డీఓ జి బాలసుబ్రమణ్యం, డ్వామా పీడీ ఎన్వీ శివప్రసాద్ యాదవ్, పశుసంవర్ధక శాఖ అధికారి చిన నరసింహులు, డిపిఒ జె అరుణ, తహశీల్దార్ జె విలమలాకురి, ఇఒపిఆర్డీ ప్రకాష్ నాథ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** పశువుల నీళ్ల తొట్టి ఏర్పాటుకు మండలంలోని కవుతరం గ్రామంలో మంగళవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయ సారథి మాట్లాడుతూ మండలంలో ఏడు పశువుల నీళ్ల తొట్టెలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒక్కొక్క నీళ్ల తొట్టి ఏర్పాటుకు 33 వేల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. పది రోజుల్లో పనులు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : వర్ల

ప్రజాశక్తి-పమిడిముక్కల: గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. మండలంలోని హనుమంతపురం గ్రామంలో పల్లె పండగ నిధులతో సిసి రోడ్లను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల పక్షాన సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లింగమనేని బాబురావు, రాజులపాటి శ్రీనివాసరావు, ఆముదాలపల్లి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

13న సమైఖ్యతా శంఖారావం

విజయవాడ : దేశ వ్యాపితంగా సాగుతున్న మతతత్వ ధోరణులు , ప్రజల మధ్య విద్వేషాలు పెంచే విధంగా భాజపా ఆరెస్సెస్ వంటి పాలకులు చేస్తున్న కుట్రలు నేపథ్యంలో సమాజంలో శాంతిని నెలకొల్పి ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ హక్కుల్ని పరిరక్షించ వలసిన బాధ్యత అందరిపై ఉందని మాజీ మంత్రి, రైతు రైతు ఉద్యమ సమన్వయ నాయకులు వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. ప్రయత్నంలో భాగంగా 'సొసైటీ ఫర్ కమ్యునల్ హార్మని' రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 13 ఉదయం విజయవాడ నగరంలోని సిద్ధార్థ అకాడెమీ ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి సమైఖ్యతా శంఖారావం సదస్సు జరుగుతుందని వివరించారు. మంగళవారం స్థానిక ఎంబివికెలో సదస్సు సన్నాహక ప్రజా సంఘాల సమావేశం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కార్యక్రమ గోడ పత్రికను వడ్డే విడుదల చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జల్లివిల్సన్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం నాయకులు షేక్ బాజీ మాట్లాడుతూ 13న జరిగే సదస్సులో రాజ్యసభ సభ్యులు కవి ఇమ్రాన్ ప్రతాప్ ఖడీ, సుప్రీం కోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్, ఇంజినీర్ కెఎల్.రావు కుమారుడు విజయరావు, ప్రముఖ జర్నలిస్టు ఆనందవర్ధన్, పౌర హక్కుల నేత హరగోపాల్‌తో పాటు సిపిఐ, సిపిఎం రాష్ట్ర కార్య దర్శులు కె.రామకృష్ణ, వి.శ్రీనివాసరావు, హాజరు కానున్నారన్నారు. సిపిఐ జాతీయ సమితి కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు న్యూ డెమొక్రసీ పార్టీ కార్యదర్శి పోలారి మాట్లాడారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు షఫీ అహ్మద్ (జర్నలిస్టు) కెవివి.ప్రసాద్ (రైతు సంఘం) ఆర్.రవీంద్రనాథ్ పి.అజయ్ కుమార్ వెంకట సుబ్బయ్య (కార్మిక సంఘాలు) సాహిత్య సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు అరసం అరుణ్‌కుమార్ అరసవిల్లి కృష్ణ చంద్రానాయక్ ఆర్.పిచ్చయ్య పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇళ్లపత్రాలు అందజేత

విజయవాడ : సెంట్రల్ నియోజకవర్గంలోని 63వ డివిజన్ వడ్డెర కాలనీ సెంటర్‌లో ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎంఎల్‌ఎ బొండా ఉమామహేశ్వరరావు ఇళ్ళ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. 20 సంవత్సరాలు పైబడి నివాసం ఉంటున్న లబ్ధిదారులు గజానికి వంద రూపాయలు చొప్పున రిజిస్ట్రేషన్లు చేయించుకున్న వారికి ఈ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చే దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్ కాని ఇళ్ల పట్టాలకు నామమాత్రపు ఖర్చుతో రిజిస్ట్రేషన్లు చేయించి అందిస్తామని వాగ్దానం చేశామని, ఈ మేరకు పట్టాలను అందజేశామని తెలిపారు. 63వ డివిజన్ కార్పొరేటర్ మోదుగల తిరుపతమ్మ, డివిజన్ అధ్యక్షులు లబ్బా వైకుంఠం, డివిజన్ ఇంచార్జ్ కొండ, సెక్రటరీ శ్రీను, పాల్గొన్నారు.

పశువులకు నీటి తొట్టెలు ఏర్పాటు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : గ్రామాల్లో పశువుల దాహార్తిని తీర్చడానికి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నీటి తొట్ల నిర్మాణ పనులు ప్రారంభ మయ్యాయి. ఈ క్రమంలో ఎమ్‌జిఎన్‌ఆర్‌ఇజిఎస్, పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలో రెండు పశువుల తొట్టెలు శంశుస్థాపన జరిగింది. డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ వారు నీటి తోట్టెలకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వం వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో పశువుల కోసం నీటి తొట్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు.

వత్సవాయి : పెనుగంచిప్రోలు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పశువుల హాస్పిటల్‌లో పశువులకు తాగునీటి తొట్టెలు, గోశాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న గోకులాలు కార్యక్రమంలో భాగంగా పెనుగంచిప్రోలు పశువుల ఆస్పత్రిలో ఏర్పాటు చేశారు.

గోకులం షెడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - నందిగామ : ఫించన్ పంపిణీలో రాష్ట్రవ్యాప్తంగా నందిగామ మంచి గుర్తింపు పొందిందని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, నందిగామ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఐతవరంలో అర్హులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం గోకులం షెడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "రాష్ట్రంలో పేదలు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్నా సరే సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఒక్కొక్కటిని అమలు చేసుకుంటూ వస్తున్నామన్నారు. నందిగామ ఆర్‌డిఒ బాలకృష్ణ, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీ,

తహశీల్దారు సురేష్, ఎంపిడిఒ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాలస్వామి అసత్య ఆరోపణలు మానుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి - విజయవాడ :

చిరు వ్యాపారస్తులకు అండగా సిఐటియు అనేక పోరాటాలు చేస్తూ వారి జీవనోపాధిని కాపాడుతుందని ఇది సహించలేని టిడిపి నాయకుడు నెలబండ్ల బాలస్వామి సిఐటియు నాయకులపై అసత్య ఆరోపణలు చేయటం సరైనది కాదని మండిపడ్డారు. మంగళవారం నవరంగ్ టాకీస్ వద్ద ఉన్న శ్రీ శ్రీ భవన్‌లో సిఐటియు ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ దొంగేదొంగ అన్నట్లు చిరు వ్యాపారస్తుల వద్ద అధికారాన్ని అడ్డం పెట్టుకొని లక్షల రూపాయలు వసూలు చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు. రవీంద్ర కూల్ డ్రింక్ షాప్ వద్ద అన్సారీ పార్క్ ఎదురుగా దౌర్జన్యంగా వ్యాపారాలు పెట్టించి రోజువారి వసూలు చేస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు. ఎన్నో సంవత్సరాలుగా బీసెంట్ రోడ్ మహంతి మార్కెట్ వద్ద చేపల వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వారి కుటుంబాలను రోడ్ల పాలు చేస్తూ మార్కెట్‌ను తరలించడానికి రెండు కోట్ల రూపాయలు డీల్ జరిగిందని, దాంట్లో వారి పాత్ర ఉందని ప్రముఖ పత్రికలో వచ్చింది నిజం కాదా? అన్నారు. సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులకు అండగా ఉంటున్నది టిడిపి ప్రభుత్వం అని చెప్పే నాయకులు అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే కండ్రిక, రాజీవ్ నగర్, సత్యనారాయణపురం, భాను నగర్, గుణదల, లెనిన్ సెంటర్లలో చిరువ్యాపారస్తులను వారే అధికారాన్ని అడ్డుపెట్టుకుని తొలగించి వారిలో కొందరి వద్ద డబ్బులు తీసుకొని మరల కొట్లు పెట్టించటం వాస్తవం కాదా ? అని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వం చొరవ తీసుకొని చిరు వ్యాపారస్తులకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో సిఐటియు సెంట్రల్ సిటీ నగర నాయకులు వై. సుబ్బారావు, ఎం.బాబురావు, బాలబొమ్మ లక్షణ, హాకర్స్, తోపుడు బండ్ల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బెవర వెంకటేశ్వరరావు, (భూలోకం) సిహెచ్ మురళి, ఎస్.కె మస్తాన్ పాల్గొన్నారు.

పోక్సో కేసులపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ : పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో ఎసిపిలకు, ఎస్‌హెచ్ఒలకు పొక్సో కేసుల్లో ఇంపార్టెంట్ టు ఇన్వెస్టిగేషన్ ఎఫ్.ఐ.ఆర్ టు చార్జ్ షీట్ వరకు తీసుకోవాల్సిన చర్యలపై పొక్సో కోర్ట్ స్పెషల్ పి.పి.కృష్ణవేణి క్షుణ్ణంగా వివరించారు. నందిగామ, మైలవరం, తిరువూరు సబ్ డివిజన్లోని అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోక్సో కేసులపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో నేర స్థలంలో ఆదునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఏవిధంగా సాక్ష్యాలను సేకరించాలని, దర్యాప్తు అనంతరం ఛార్జ్ షీట్ ఏ విధంగా వేయాలి అనే విషయాలు వివరించారు. అడ్మిన్ డిసిపి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుండి వివిధ కారణాల చేత సిబ్బందికి ఆర్‌సి కోర్సులను నిర్వహించలేకపోయామన్నారు. పొక్సో కేసులు ఎంతో సున్నితమైనవని ప్రతి ఒక్కరూ శిక్షణ ఇచ్చే ప్రతి అంశాన్ని పూర్తిగా తెలుసుకోవాలని అన్నారు. ఏవైనా అనుమానాలు ఉంటే వెంటనే అధికారులను అడిగి తెలుసుకుని నివత్తి చేసుకుని పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులు/ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ బి టి ఎస్ ఉదయ రాణి , కష్ణమూర్తి నాయుడు , ఏసీపీలు ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

పలుచోట్ల పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : పేదల సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని.. ఎన్‌టీఆర్ భరోసాతో నిరుపేదలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తోందని, పేదల సేవే పరమావధి అన్న స్ఫూర్తితో లబ్ధిదారులకు ఇంటివద్దే పెన్షన్ల పంపిణీ చేస్తున్నట్లు సీసీఎల్‌ఏ, జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి తెలిపారు. సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పరిశీలనలో భాగంగా మంగళవారం జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి విజయవాడ రూరల్, గొల్లపూడి రెండో సచివాలయం పరిధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెన్షన్ల పంపిణీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న తీరును పరిశీలించారు. వివిధ కేటగిరీల లబ్ధిదారులు పెదపూడి అనిల్ కుమార్, ఎం.గుణశేఖర్, ఏపూరి మురళి, కోపూరి సంధ్యారాణి, మందా బ్యూలాకు పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీఎల్‌డీవో నిర్మల, ఎమ్మార్వో సుగుణ, ఎంపీడీవో మురళీకష్ణ, ఈవోపీఆర్‌డీ దుర్గాప్రసాద్, పంచాయతీకార్యదర్శి ఎం.స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ : అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరుకు ఉత్తర్వులు ఇవ్వాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. పెన్షన్లను లబ్ధిదారుల నివాస గహానికి వెళ్లి సంబంధిత సెక్రటరీ ద్వారా స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కాల పరిమితి ముగిసినా, అర్హులైన పెన్షన్ లబ్ధిదారుల నుండి నేటికీ దరఖాస్తులు కూడా స్వీకరించకుండా పేద వృద్ధులైన లబ్ధిదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వారు విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న విధంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సామాజిక సంక్షేమ పెన్షన్ మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేయని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.

రెడ్డిగూడెం : రాష్ట్ర ప్రభుత్వ కూటమి అమలు చేస్తున్న పింఛన్ పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి రఘువాపురం, రంగాపురం గ్రామాల్లో పాల్గొన్నారు. గ్రామ పెద్దలకు స్వయంగా పింఛన్ అందజేసి, ప్రభుత్వ సంక్షేమ విధానాలపై అవగాహన కల్పించారు.

కంచికచర్ల : కంచికచర్ల మండలంలో పింఛన్ల పంపిణీ పండుగలా ప్రారంభమైంది. కంచికచర్ల ఎంపిడిఒ బిఎం.లక్ష్మీ కుమారి కార్యాలయ సిబ్బందితో కలసి మంగళవారం ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి అర్హులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారులకు సకాలంలో పెన్షన్లు పంపిణీ చేయాలని సిబ్బందిని కోరారు. ఎంపిడిఒ వెంట ఎంపిడిఒ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ టి.దుర్గా మల్లేశ్వరి, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ వెల్లంకి రామారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం అధికారులు, సచివాలయం సిబ్బంది లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ 3 పరిధిలోని పుష్ప హెూటల్ సెంటర్లో పెన్షన్ పంపిణీ చేసిన ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) పి.వెంకటనారాయణ మాట్లాడుతూ, కమిషనర్ ఆదేశాల మేరకు లబ్ధిదారులందరికీ సకాలంలో పెన్షన్ పంపిణీ చేస్తున్నారని, అధికారులు, సచివాలయం సిబ్బంది తమ పరిధిలోగల పెన్షన్ దారులు అందరికీ శనివారం ఉదయం నుండి ఫంక్షన్ పంపిణీ చేస్తున్నారని. శనివారం మధ్యాహ్నం మూడు గంటల వరకు నగరపాలక సంస్థ పరిధిలోగల సర్కిల్ 1 పరిధిలో 20,370 పెన్షన్ లకు 19,357, సర్కిల్ 2 పరిధిలో ఉన్న 25,666 గాను 24,365 సర్కిల్ 3 పరిధిలో ఉన్న 20,363 గాను 19,251 పెన్షన్లు పంపిణీ చేశారని, మిగిలినవి కూడా సత్వరమే పూర్తి చేసి పింఛన్ లబ్ధిదారులకు సత్వరమే అందిస్తారని తెలిపారు.

వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న సత్యబాబు

పింఛన్లు అందజేస్తున్న విఎంసి అధికారులు

పెన్షన్ పంపిణీ పరిశీలించిన సెర్ప్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌లో పింఛన్లు పంపిణీ విధానాన్ని తెలంగాణ రాష్ట్రానికి చెందిన సెర్ఫ్ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సెర్ఫ్ బృందం పెన్షన్ సిబ్బందిని లబ్ధిదారులు పెన్షన్ తీసుకుని విధానం గురించి తెలుసుకున్నారు.

ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి - విజయవాడ : పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి, పదవీ విరమణ చేసిన ఐదుగురు పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి సరిత అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. టాస్క్ ఫోర్స్ ఎడిసిపి ఎ.శ్రీనివాసరావు, గుణదల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ రఖీబ్, మూడవ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ జె.రంగయ్య, సి.ఎస్.బి. అసిస్టెంట్ సబ్ ఇనిస్పెక్టర్ వైఎన్ మహంకాళిరావు, సి.ఎ.ఆర్. ఎ.ఆర్.హెచ్‌సి ఎన్ శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ పొందారు.

జగ్గయ్యపేట : 36 సంవత్సరాల నుండి శానిటేషన్ డిపార్ట్మెంట్‌లో శానిటేషన్ మేస్త్రిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న ఏపూరి తిరుపతయ్యను ఎంఎల్‌ఎ శ్రీరాం సన్మానించారు. పదవీ విరమణ కార్యక్రమానికి హాజరైన ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ తాయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ రామ్మోహన్, శానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు, మైనేని రాధాకష్ణ, జూనెబోయిన శ్రీనివాసరావు, పేరం సైదేశ్వర రావు, గొట్టే నాగరాజు, మల్లెల కొండయ్య, మారేపల్లి భాష, జి.వైకుంఠేశ్వర రావు, ఎ.సత్యం పాల్గొన్నారు.

ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించొద్దు

బందరు మున్సిపల్ కార్యాలయం వద్ద కాంట్రాక్టు కార్మికుల ధర్నా

బందరు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సిఐటియు, ఎఐటియుసి నాయకులు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: ఆప్కాస్ రద్దుచేసి పొరుగు సేవల సిబ్బందిని ప్రైవేటు ఏజెన్సీలకు కట్టబెట్టే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడనాడాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా ఉపాధ్యక్షులు బూర సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. మంగళవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు), ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలందిస్తున్న మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న సబ్బులు, చెప్పులు, కొబ్బరి నూనెలు వెంటనే అందించాలని కోరారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగిస్తే ఉద్యోగ భద్రత లేకుండా పోతుందన్నారు. కార్మికులకు వయోపరిమితిని 62 సంవత్సరాలకు పెంచాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ల నాయకులు సిహెచ్.బుల్లెమ్మ, ఉపాధ్యక్షులు టి వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు పి.సంజీవమ్మ, సిహెచ్ వీరమ్మ, సంగంరెడ్డి కోటేశ్వరరావు, వై విజయ, ఎర్రంశెట్టి దుర్గాప్రసాద్, కర్ణాటక దుర్గాప్రసాదరావు, సిరంశెట్టి వెంకటేశ్వరరావు, సిరంశెట్టి శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నిత్యాన్నదానం పథకానికి మంగళవారం మచిలీపట్నంకు చెందినకమ్మిలి కృష్ణప్రసాద్, నాగ పద్మావతి దంపతులు వారి కుమార్తె పేరు మీద రూ.50 వేలు విరాళంగా అందజేశారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించారు.

రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-ఉంగుటూరు: గ్రామాల్లో కూలీ పనులు కల్పించడంతో పాటు చిన్నపాటి సమస్యలు పరిష్కారం కోసం, గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ చట్టం దోహదపడుతుందని ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఉపాధి హామీ చట్టంలో భాగంగా లింకు రోడ్ల అభివృద్ధికి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరంగారావు, ఎంపిడిఓ జోగేశ్వరరావు, ఎపిఓ అశోక్ జె రాజ్, టిడిపి నాయకులు దయాల రాజేశ్వర రావు, మూల్పూరి సాయి కళ్యాణి, చలసాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఖాతాదారుల వద్దకే బ్యాంకు సేవలు

సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రమేష్

ప్రజాశక్తి-చల్లపల్లి

గత 44 సంవత్సరాలుగా చిత్తూరు, కృష్ణాజిల్లాల్లో 246 శాఖలతో అభివృద్ధి పథంలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ సప్తగిరి గ్రామీణ బ్యాంక్ ఖాతాదారులకు డిపాజిట్లపై అత్యధిక వడ్డీని అందిస్తున్నామని సప్తగిరి గ్రామీణ బ్యాంక్ చల్లపల్లి మేనేజర్ పి.రమేష్ తెలిపారు. మంగళవారం చల్లపల్లిలో ఆటో కాన్వాయ్ నిర్వహించి స్వయంగా ప్రతి షాపుకి వెళ్లి షాపు యజమానికి, ఖాతాదారులకు బ్యాంక్ సేవల గురించి వివరించారు. మొబైల్, నెట్ బ్యాంకింగ్, యూపీఐ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ యార్ల మౌనిక మాట్లాడుతూ ఖాతాదారులకు బ్యాంకు ప్రవేశపెట్టిన డిజిటల్ సేవల ద్వారా లావాదేవీలలో సమయాన్ని వధా కాకుండా చూసుకుంటూ తక్షణ అవసరాలకు ఇంటి వద్దనే బ్యాంక్ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ తేజేంద్ర, గోల్డ్ అప్రైజర్ నాగబాబు, సహాయక సిబ్బంది అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-పమిడిముక్కల: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు దేశంలో పేదరికం నిర్మూలనకు ఎంతో ఉపయోగపడతాయని హనుమంతపురం గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు అన్నారు. మంగళవారం హనుమంతపురం గ్రామంలో ఉపాధి హామీ పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడంకి, మంటాడ లంకపల్లి, కృష్ణాపురం అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, రాజులపాటి రామాంజనేయులు, రాజులపాటి శ్రీనివాసరావు, వెంకటేశ్వర తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ప్రారంభం

ప్రజాశక్తి-మొవ్వ : క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల మంగళవారం నుంచి పునఃప్రారంభమైంది. ప్రభుత్వాదేశాలతో కళాశాలను ఈ నెల 24వ తేదీ వరకు నిర్వహించడానికి యాజమాన్యం సిద్ధమైంది. తొలి రోజు ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం విద్యార్థులు 60 మంది, నలుగురు అధ్యాపకులు హాజరయ్యారు. మిగిలిన వారు ఈనెల 5వ తేదీ వరకు నిర్వహించే పరీక్ష పేపర్ల వాల్యూషన్ తర్వాత హాజరవుతారు. ఈ సందర్భంగా కాలేజీలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించారు.

విద్యాభివృద్ధికి చర్యలు : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని 47వ డివిజన్లో మున్సిపల్ స్కూల్ని మంత్రి సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి స్కూల్లో ఉన్న సదుపాయాలు, మిడ్ డే మీల్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర విద్యా వ్యవస్థలో మార్పులు తెచ్చే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. నో బ్యాగ్ డే ప్రకటించి ప్రతి శనివారం కూడా మోరల్ ఎడ్యుకేషన్, క్రాఫ్ట్ ఎడ్యుకేషన్ లాంటి వినూత్న విధానాలకు శ్రీకారం చుట్టాం అన్నారు.గత ఐదు సంవత్సరాల పాటు రాష్ట్ర విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేశారన్నారు.ఎయిడెడ్ స్కూళ్ల ఆస్తుల్ని లాక్కునేందుకు కుట్రలు చేశారని జీవో నెం.117తో విద్యా వ్యవస్థను నాశనం చేశారన్నారు. దీనిపై ఇటీవల కాలంలో ఎమ్మెల్యేలందరి అభిప్రాయాలు సేకరించి పరిస్థితుల్ని మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు ఉండాలనే లక్ష్యంతో 16,800 ఉపాధ్యాయ నియామకాలకు నోటిఫికేషన్ ఇచ్చాం అని గుర్తు చేశారు. వచ్చే విద్యా సంవత్సరంలోనే ఉపాధ్యాయ నియామకాలు పూర్తి చేస్తాం అని అదే సమయంలో తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థులకు ఆర్థిక సాయం అందించే చర్యలకు శ్రీకారం చుట్టాం అన్నారు. అదే విధంగా విద్యా రంగాన్ని సమూలంగా మార్చే లక్ష్యంతో పేరెంట్ టీచర్ సమావేశాలు నిర్వహిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రజలు ముందుకు రావాలన్నారు.ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లను తయారు చేసుకుందాం అని సూచించారు. అలాగే విద్యార్థుల శక్తి సామర్థ్యాలతో పాటు, ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని కూడా పర్యవేక్షించుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు. విద్యా రంగంలో మచిలీపట్నానికి ఉన్న గుర్తింపును పునరుద్ధరిద్దామని మంత్రి పిలుపునిచ్చారు.

తడి, పొడిచెత్తపై అవగాహన కల్పించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-ఉంగుటూరు: తడి చెత్తను, పొడి చెత్తను వేరు వేరుగా ఎందుకు వేయాలి అనేది గ్రామ ప్రజలకు వివరించి చైతన్య పరచాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అన్నారు. మంగళవారం మండలంలోని వెల్దిపాడు గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం వర్మీ కంపోస్టు ఎరువు తయారీ కేంద్రాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ తడి చెత్తను, పొడి చెత్తను వేరు వేరుగా ఎందుకు తీసుకోవాలి అనేది ముందుగా ప్రజలకు వివరించాలని అలా వివరించి దాని యొక్క ప్రాధాన్యత ను ఏ విధమైన అవసరాలకు వినియోగిస్తాం అనేది ప్రజలకు తెలియజేసి అవగాహన కల్పించడం ద్వారా ప్రజల మన్ననలు సహాయ సహకారాలు మనకు అందుతాయి అని అప్పుడే ప్రభుత్వ లక్ష్యం మన పని సులువుగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ జోగేశ్వరరావు, ఇఒపిఆర్డీ ప్రకాష్ నాథ్, పంచాయతీ కార్యదర్శి ఎన్ ఆదిశేషు పాల్గొన్నారు.

నేడు మాధవరావు సంస్మరణ సభ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో 1960వ దశకంలో చురుగ్గా పనిచేసి ఎన్నో ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న యర్రంశెట్టి మాధవరావు సంస్మరణ సభ బుధవారం మోపిదేవి మండలంలోని మేరకనపల్లిలో జరుగుతుందని మాధవరావు కుమారుడు పూర్ణచంద్రరావు తెలిపారు. ఉదయం పది గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాల్గొంటారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రేపు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలో కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 3వ తేదీ గురువారం ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గుడ్లవల్లేరు మండల పరిషత్ ప్రాంగణము నందు అర్హిదారులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారని ఎంపీడీవో టీ విజయసారథి తెలిపారు. కార్పోరేషన్ లోన్లకు దరఖాస్తు చేసుకున్నవారంతా అర్జీతో పాటుగా ఆధార్ కార్డు, రైస్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రము మరియు బ్యాంక్ పాస్ పుస్తకము మొదలగు ధ్రువపత్రాలు ఒరిజినల్, రెండు జిరాక్స్ కాపీలు తీసుకుని ఇంటర్వ్యూకి హాజరుకావాలని కోరారు.

కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు: డా. జ్యోతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ కోచింగ్ సెంటర్‌ను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ బాధ్యులు కె.ఆనంద్ విశ్వమోహన్ కోరారు. సంవత్సర కాలంగా నడుపబడుతున్న కంప్యూటర్ కోచింగ్ సెంటర్‌లో కంప్యూటరు లిటరసీ, సర్టిఫికేట్ కోర్సు ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్, డిప్లొమా ఇన్ డెస్క్ టాప్ పబ్లిషింగ్, మైక్రోసాఫ్ట్ ఆఫీసు, ఫోటోషాప్, జూగుల్ వర్క్‌స్పేస్, పైథాన్ ప్రోగ్రామింగ్, ఒరాకిల్, జావా మొదలైన కోర్సులు నేర్పనున్నట్లు తెలిపారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు ప్రతీ బ్యాచ్ కు కేవలం 20 మందితో బ్యాచ్‌లకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9701463015, 9493555429 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

సిఎం సహాయ నిధి అందజేత

ప్రజాశక్తి-గుడివాడ : ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని టిడిపి నేత వెనిగండ్ల రాముకృష్ణ (నాని) అన్నారు. మంగళవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో నందివాడ మండలం ఒద్దులమేరక గ్రామానికి చెందిన మెరుగుమాల వెంకటేశ్వరరావుకు వైద్య చికిత్సల నిమిత్తం లక్ష రూపాయల ఎల్ఓసి, గుడివాడ సత్యనారాయణపురానికి చెందిన అల్లాడి రమణ అనే మహిళ వైద్య చికిత్సల నిమిత్తం మంజూరైన రూ.60వేల ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసి పత్రాలను వెనిగండ్ల నాని బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, తుమ్మలపల్లి గ్రామ సర్పంచ్ సింగాల రాధాకృష్ణ, ప్రభాకర్, సాంబశివరాజు, రాజు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ దరఖాస్తులు పరిశీలన

ప్రజాశక్తి - చందర్లపాడు : మండలంలో బిసి, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, బ్రాహ్మణులు, ఈడబ్ల్యూఎస్, కాపు కులాల వారి వెనుకబడిన తరగతుల సహకార సంస్థ, విజయవాడ వారి ద్వారా స్వయం ఉపాధి కల్పనకు ఆర్థిక సహాయం చేసేందుకు గానూ ఆన్‌లైన్ పద్ధతి ద్వారా దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపిడిఒ ఎస్.వి.నాంచారయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారులందరికీ ఈనెల 2న ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు చందర్లపాడు, బొబ్బిళ్ళపాడు, బ్రహ్మబోట్లవారి పాలెం, వారికి, 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కాంద్రపాడు, కాసరబాద, కొడవటికల్లు, పొక్కునూరు, ఉస్తేపల్లి, వెలది కొత్తపాలెం, 3న ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ముప్పాళ్ళ, మునగాలపల్లి, తోటరావలపాడు, గుడిమెట్ల, ఏటూరు, చింతలపాడు, 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు కోనాయపాలెం, తుర్లపాడు, వివరింతలపాడు, పున్నవల్లి గ్రామాల వారికి మండల ప్రజాపరిషత్ కార్యాలయం చందర్లపాడులో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు, బ్యాంకుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు సంబంధిత ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం, సంబంధించిన కాపీలు తీసుకురావాలని సూచించారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ సత్య దివ్యాంగులు సేవా సమితి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా వేసవికాలంలో చలివేంద్రం మజ్జిగ పంపిణీ చేశారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు మజ్జిగ పంపిణీ, తాగునీటి పంపిణీ జరుగుతుందని నిర్వాహకులు రామిరెడ్డి కోటి సూర్యం తెలిపారు. మజ్జిగ వితరణ దాతలు లక్కీ ఏసీ వర్క్స్ అండ్ స్పేర్ పార్ట్స్ అధినేత చాపల జ్వాల సౌజన్యంతో 1000 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. టిడిపి నందిగామ పట్టణ అధ్యక్షుడు ఏచూరి రాము చలివేంద్రం ప్రారంభోత్సవం చేశారు. రామిరెడ్డి కోటి సూర్యం, జల్లా రవి, దేవత విశ్వేశ్వరరావు, గంటా కృష్ణ, మారం అమరయ్య, పులిపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

ప్రజాశక్తి - గంపలగూడెం : ప్రకృతి వ్యవసాయంతోనే మానవుని ఆరోగ్యం ముడిపడి ఉంటుందని తిరువూరు ఎడిఎ కెనడి తెలిపారు. మంగళవారం స్థానిక ఐకెపి కార్యాలయంలో వ్యవసాయం రైతు సాధికార సంస్థ, కమ్యూనిటీ మేనేజ్మెంట్ (ఎపి సిఎన్ఎఫ్) ఫామింగ్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ జరిగింది. ఈ సందర్భంగా కెనడి మాట్లాడుతూ, పాత పద్ధతిలా సేంద్రియ ఎరువులను వాడి పంటలు పండిస్తే మంచిదన్నారు. అందుకు గ్రామాల్లో రైతులను చైతన్యపరిచి, ప్రోత్సహించాలని కోరారు. ప్రకృతి వ్యవసాయానికి మండలంలోని ఉమ్మడి దేవరపల్లి, నెమలి, గంపలగూడెం గ్రామాలను ఎంపిక చేసినట్లు చెప్పారు. స్థానిక వ్యవసాయ అధికారి బి.సాయి శ్రీ మాట్లాడుతూ భూమిలో నిరంతరం ఏదో ఒక పంటను సాగు చేస్తూ, ఉంటే భూమి ఆరోగ్యంగా ఉంటుందన్నారు. రాష్ట్ర కార్యాలయ ప్రతినిధి టి.ఎల్ జానకి పాల్గొని మాట్లాడుతూ ప్రకృతి ద్వారా సంక్రమించే ఎరువులను వాడాలంటూ ప్రకృతి వ్యవసాయంలో ప్రధానంగా కషాయ వాడకాలు ముఖ్యమన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఐకెపి ఎపిఎం గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వైద్యాధికారి ఎం.సుహాసిని సందర్శించి అన్ని కార్యక్రమాలను సమీక్షించి తగు సూచనలు చేశారు. మంగళవారం విచ్చేసిన ఆమె ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లా డుతూ అసంక్రమిక, సంక్రమిక సర్వే మీద సమీక్ష చేసి త్వరితగతిన పూర్తి చెయ్యాలని ఆదేశించారు. సర్వే పర్యవేక్షణకు రంగాపురం సచివాలయం పరిధిలోని బూరుగుగూడెం గ్రామాన్ని సందర్శించి తగు పరీక్షలు చేయడం గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని ఆరోగ్య విద్యాబోధన చేశారు. సర్వేలో భాగంగా కేన్సర్, రక్తపోటు, థైరాయిడ్, మధుమేహం వంటి వ్యాధుల గురించి తెలిపారు. కుటుంబ సభ్యులకు పెరటి తోటల్లో తోటకూర వంటి ఆకుకూరలు పెంచుకోవాలని రక్తహీనత నుండి కాపాడుకోవాలని తగు సూచనలు చేస్తూ ఆరోగ్య విద్యాబోధన చేశారు.

33 మందికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : మద్యం సేవించి వాహనాలు నడిపిన 33 మందికి న్యాయస్థానం జరిమానా విధించింది. 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 33 కేసుల్లో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను ఆరవ అడిషనల్ జ్యూడిషల్ మెట్రో పాలిటన్ కోర్టులో మంగళవారం ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 33 మందిలో 14 మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున మిగిలిన 19 మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున జరిమానా విధించారు.

ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో మంగళవారం లౌకిక రాజ్యాంగ పరిరక్షణ సభ సమావేశం నియోజకవర్గ సిపిఐ సమితి కార్యదర్శి అంబోజీ శివాజీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో కే రామకష్ణ మాట్లాడుతూ భగత్ సింగ్ వర్ధంతి మార్చి 3 నుండి ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు లౌకిక రాజ్యాంగ పరిరక్షణ సభలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క మంచి పని అయినా చేశారని అధికారంలోకి వస్తే రెండు కోట్ల ఉద్యోగాలు, పేదరిక నిర్మూలన, నల్లధనాన్ని వెలికి తీస్తామని చెప్పి ఏ ఒక్క పని కూడా చేయలేదన్నారు. మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌లో వక్ఫ్ తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందని

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ఇది దుర్మార్గమని అన్నారు. రానున్న కాలంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ విధానాలపై సిపిఐ ఎనలేని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యదర్శి దోనేపూడి శంకర్ పార్టీ నాయకులు జై శ్రీనివాసరావు పోతుపాక వెంకటేశ్వర్లు, పిచ్చియ్య, బ్రహ్మం, సుబ్బారావు, ప్రసాద్, అబ్దుల్, ముజీమ్, కరిసే మధు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వైన్‌షాపులు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో వైన్‌షాపులు ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. అలా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఎక్కడైనా బెల్టు షాపులుంటే బెల్టు తీసి తాటలు తీస్తానని హెచ్చరించినప్పటికీ నందిగామ పట్టణ పరిధిలో , మండల పరిధిలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. తాజాగా నందిగామ భారత టాకీస్ సెంటర్లో ఉన్న ఎస్ఎల్‌టి వైన్‌షాప్‌లో లూజ్ విక్రయాలు చేస్తున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. తమను ఎవరు ఏమీ చేయలేరని ఎక్సైజ్ అధికారులకు మామూలు ఇస్తున్నామని షాపు నిర్వాహకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ లూజ్ విక్రయాలపై నందిగామ ఎక్సైజ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

ఆప్కాస్ రద్దు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ర్యాలీ

ప్రజాశక్తి - తిరువూరు : ఆప్కాస్ రద్దు చేసి ప్రైవేట్ ఏజెన్సీలకు కట్టబెట్టే చర్యలను విడనాడి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో తిరువూరు పట్టణంలో మంగళవారం ర్యాలీ చేసి అనంతరం చీరాల సెంటర్లో ధర్నా చేశారు. సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వరావు, ఎస్‌వి భద్రం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆప్కాస్‌ను రద్దుచేసి పరుగు సేవలకు సిబ్బందికి నియామకాలు ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాలని తీర్మానం చేయటం కార్మికులను మోసం చేయటమేన్నారు. ఆప్కాస్ కన్నా మెరుగైన సేవలు అందించడం అంటే కార్మికుల పర్మినెంట్ చేయటమేనన్నారు. కాంట్రాక్ట్ వ్యవస్థలో

కార్మికులకు భద్రత ఉండదని, జీతాలు ఎప్పుడు ఇస్తారో కూడా తెలియదని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమణ, సామ్రాజ్యం, గురవయ్య, నరసరావు, దుర్గారావు, వెంక టరమణ, విజయమ్మ, వెంకటకృష్ణ, నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం రాక నేపథ్యంలో పారిశుద్ధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి - నందిగామ : ఈ నెల 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నందిగామ రానుండటంతో చందాపురం గ్రామంలో పారిశుధ్య పనులు జిల్లా డిఎల్‌పిఒ రాఘవన్ పరిశీలించి స్థానిక అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. చందాపురం - ముప్పాళ్ల గ్రామాల మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సభ ఉండటంతో జిల్లా అధికారులు పారిశుధ్య పనులపై దృష్టి సారించారు. చందాపురం గ్రామంలో పారిశుధ్య పనుల పట్ల డిఎల్‌పిఒ రాఘవన్ ఇన్‌ఛార్జ్ పంచాయతీ కార్యదర్శిపై, నందిగామ మండల ఇఒ పిఆర్డిఒపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో రోడ్డు పక్కన చచ్చిన కుక్కలు పడేసి ఉండటం పంచాయతీ ఇన్‌ఛార్జ్ కార్యదర్శి నిర్లక్ష్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇన్‌చార్జ్ కార్యదర్శికి షోకాజ్ నోటీసులివ్వాలని ఇఒపిఆర్‌డిని ఆదేశించారు. దాపురం గ్రామంలో వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్లు నిరుపయోగంగా, వర్మీకంపోస్టు ఎరువులు లేకపోవటంతో పంచాయతీ ఇన్‌ఛార్జ్

పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నిస్తున్న డిఎల్ పిఒ

కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి నిబంధనలకు సెలవు పెట్టడం, తక్షణమే విధుల్లో చేరాలని ఇఒపిఆర్డి ఆదేశించారు. అనంతరం పంచాయతీ ఇన్‌చార్జ్ కార్యదర్శి సురేష్, పారిశుధ్య కార్మికులతో జంతు కళేబరాలను తొలగించారు. వర్మీకంపోస్టు ఎరువులు తీసుకు వచ్చి పెడతామని చెప్పారు. నందిగామ ఇఒపిఆర్డి జ్యోతి, ఇన్ చార్జ్ కార్యదర్శి సురేష్, మాగల్లు పంచాయతీ కార్యదర్శి కె రవి, కేతవీరునిపాడు పంచాయతీ కార్యదర్శి చెరుకూరి రవి, మునగచర్ల పంచాయతీ కార్యదర్శి మురళీ పాల్గొన్నారు.

అమెరికాలోని టాప్ యూనివర్శిటీల్లో ఇన్విక్ట విద్యార్థులకు ప్రవేశాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రపంచంలోనే అత్యుత్తమ అమెరికన్ విశ్వవిద్యాలయాల్లో విజయవాడ ఇన్విక్ట విద్యార్థులకు అడ్మిషన్ లభించిందని ఇన్విక్ట మేనేజింగ్ డైరెక్టర్ వివేకానందమూర్తి జొన్నలగడ్డ తెలిపారు. గాయత్రీనగర్‌లోని ఇన్విక్టా సంస్థ కార్యాలయంలో అమెరిక్ విశ్వవిద్యాలయాలల్లో అడ్మిషన్ లభించిన విద్యార్థులను మంగళవారం సాయంత్రం అభినందన సభ నిర్వహించి అభినందించారు. ఈ సందర్భంగా వివేకానందమూర్తి మాట్లాడుతూ ఆకర్ష్ చిట్టినేని అనే విద్యార్థి అమెరికాలోని మొదటి ర్యాంకు కలిగిన డ్యూక్ యూనివర్శిటీ, ప్రతిష్టాత్మకమైన రైస్ యూనివర్శిటీ, కాలిఫోర్నియా యూనివర్శిటీ, యూనివర్శిటీ ఆఫ్ ఇలినీయర్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఉన్నత విద్యా కోర్సులు చదివేందుకు అర్హత సాధించాడని తెలిపారు. మరో విద్యార్థి శివ ఆదిత్య వెలగపూడి యూనివర్శిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో సీటు సాధించాడని పేర్కొన్నారు. ఆదిత్య మిరియాల, వేమూరి వేద వైభవ్, హేమంత్ ఆదిత్య, కిరీటీ కామినేని విద్యార్థులు మేరీ ల్యాండ్ యూనివర్శిటీలో సీటు సాధించారని తెలిపారు. పర్ణిక శెట్టిపల్లి, విశాలక్ష్మి పుచ్చకాయల, శ్రీహిత మదినీడి, హర్షవర్ధన్ పెనిస్లేవియా యూనివర్శిటీలో సీటు సాధించారని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ, అమెరికన్ యూనివర్శిటీలో చదువుకోవాలని చిన్ననాటి నుండి కల ఉండేదని ఆ కల ఇప్పుడు నెరవేరడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

మైలవరంలో శాంతి ర్యాలీ చేస్తున్న క్రైస్తవ సంఘాల పాస్టర్లు

శాంతి ర్యాలీ

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం క్రైస్తవ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై నిజాలను నిగ్గ తేల్చాలని మైలవరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ ప్రవీణ్ మృతిపై అనేక అనుమానాలున్నాయని వాటిని నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ అబ్దుల్ దరియాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్రైస్తవ సంఘాల పాస్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

4 నుండి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - గంపలగూడెం: స్థానిక సీతారాముల ఆలయ ప్రాంగణంలో శ్రీ స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 4వ తేదీ శుక్రవారం నుండి 9వ తేదీ బుధవారం వరకు జరగనున్నట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కె.కోదండరాం తెలిపారు. 6వ తేదీ ఉదయం 6 గంటలకు స్థానిక గాంధీ సెంటర్లో ఎదుర్కోలు ఉత్సవం, అంతరం 10 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణం పురోహితులు దేవయాజన శ్రీధరాచార్యులు, బృదంచే జరుగుతుందన్నారు. ఆరు రోజులు పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాల్లో యాత్రికులు పాల్గొనాలని కోదండరాం కోరారు.

పాలేటిలో పడి బీహార్ యువకుడు మృతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ సమీపంలోని పాలేటిలో బీహార్ రాష్ట్రానికి చెందిన యువకుడు మహమ్మద్ పైజాన్ (22) అనే యువకుడు సోమవారం సాయంత్రం స్నేహితులతో కలిసి ఈత కొట్టేందుకు సరదాగా పాలేటిలో దిగటంతో మునిగి పోయాడు. భాషిత్ అనే యువకుడు జగ్గయ్య పేట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మంగళవారం మధ్యాహ్నం పైజాన్ మృతదేహం పాలేరులో లభ్యమైంది. మృతదేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడు బీహార్ రాష్ట్రంలోని బడిశంఖ గ్రామానికి చెందినవాడు. అవివాహితుడు, ఉపాధి కోసం వచ్చాడని పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - తిరువూరు : వాసవీ క్లబ్స్ ఆధ్వర్యంలో తిరువూరు ఫ్యాక్టరీ సెంటర్ లో స్టిక్కరింగ్ శ్రీనివాస్ షాపు వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీని నగర పంచాయతీ కమీషనర్ జి.లోవరాజు ప్రారంభించారు. వాసవీ క్లబ్ నాయకులు గత 10 సంవత్సరాల నుంచి నిర్విఘ్నంగా వేసవి కాలం లో దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేస్తూ ఉండటం అభినందనీయమని కమీషనర్ పేర్కొన్నారు. ఈ మజ్జిగ పంపిణీ వేసవి కాలమంతా జరుగుతుందని వాసవిక్లబ్స్ అధ్యక్షులు సముద్రాల కిరణ్ కుమార్, అత్యం పుష్ప వాణి, గుర్రం పవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి నాయకులు కొత్తగుండ్ల ప్రసాదరావు, దేవిశెట్టి బాలకృష్ణ, జూలూరు రమణయ్య, నాగుబండి ప్రకాశరావు, చిత్తలూరు నాగలక్ష్మీ, నాళ్ళ సూర్య ప్రకాశరావు, ఆర్య వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ 'ఉపాధి' కల్పిస్తాం

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్

ప్రజాశక్తి-గన్నవరం: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద వచ్చే మూడు నెలలకు కూలీలకు పని కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం పంచ ప్రాధాన్యాల పేరిట గ్రామాల్లో పనులు కల్పించనుందని పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన గన్నవరం మండలం, గన్నవరం గ్రామంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి శాఖ కమిషనర్ ఎం కష్ణతేజ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం డైరెక్టర్ వీకే షణ్ముఖ్ కుమార్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తదితరులతో కలిసి పర్యటించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పొలంలో చెరువు తవ్వడం, ఉద్యాన పంటలకు పాదులు చేయడం వంటి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26వ సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొత్త పనులకు శ్రీకారం చుట్టామన్నారు. వేసవిలో పశువుల దాహార్తిని తీర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా 15 వేల తాగునీటి తొట్టెలను నిర్మించేందుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఆ మేరకు ఏప్రిల్ 15 నాటికి నిర్మాణాలను పూర్తి చేస్తామని, తద్వారా వేసవికాలంలో పశువులకు తాగునీటి సమస్య లేకుండా చేస్తామన్నారు. ఉపాధి హామీ పథకం అమలులో ఏప్రిల్, మే, జూన్ నెలలు ఎంతో కీలకమని, పనులేవి లేక పెద్ద మొత్తంలో కూలీలు ఖాళీగా ఉండే సమయమని గుర్తు చేస్తూ, ప్రతి గ్రామపంచాయతీలో అవసరమైన పనులను గుర్తించి ప్రతి ఒక్కరికీ పని దినాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనులేవీ లేవనే పరిస్థితి రాకూడదని, ఆ దిశగా అధికారులు తగిన చర్యలు తీసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలని సూచించారు. దీని ద్వారా వారికి వేతనం లభించడంతోపాటు రాష్ట్రంలోని ఆయా గ్రామాలకు సిసి రోడ్లు, ఉద్యానవన సంరక్షణ, నీటి గుంతల సంరక్షణ తదితర పనుల రూపంలో సంపద లభిస్తుందన్నారు. వీటన్నిటిని ప్రణాళిక బద్ధంగా ముందుకు తీసుకువెళ్తే ఉపాధి హామీ పథకం అమలులో రాష్ట్రం ముందంజలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం ప్రకారం ఒక జాబ్

ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న శశిభూషణ్

కార్డులోని కుటుంబం సభ్యులందరికీ సంవత్సరానికి వంద పని దినాలు కల్పించడం జరిగిందని, అయితే అభ్యర్థన మేరకు ఎక్కువ పని దినాల కల్పనకు ప్రయత్నిం చేస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన 52 కరువు మండలాల ప్రాంతాలలో 150 రోజుల పని దినాలు కల్పించే దిశగా చర్యలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డివిజన్ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, పశుసంవర్ధక శాఖ అధికారి చిన నరసింహులు, డిపిఓ జే అరుణ, ఎంపీడీవో టి స్వర్ణలత, తహసిల్దార్ కేవీ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్యామశాస్త్రి జయంతి

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ ఉపద్రష్ట వారి సత్రంలో శ్రీశ్యామకృష్ణ గానసభ, శ్రీత్యాగబ్రహ్మ వైభవ ప్రకాశసభ వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం శ్రీశ్యామశాస్త్రి వారి 263వ జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది. సాయంత్రం పూజా కార్యక్రమం తొలుత ప్రఖ్యాత సంగీత విద్వాంసులు విష్ణుభట్ల సోదరీమణులుగా ప్రసిద్ధి చెందిన సరస్వతి, కష్ణవేణి గాత్రయుగళ కచేరి ఆద్యంతం వీనులవిందుగా జరిగింది. వీరు నీలాయతాక్షి కతితో ప్రారంభించి, ఆహిరి రాగంలో మాయమ్మ, మధ్యమావతి రాగంలో పాలించుకామాక్షి కతులను గానం చేశారు. మధ్యమావతి రాగాలాపన, స్వరకల్పన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. చివరగా పున్నాగవరాళి రాగంలో కనకశైలవిహారిణీ కతి గానం చేశారు. ఈ కార్యక్రమానికి వయొలిన్ పై పాలపర్తి నాగేశ్వరరావు, మదంగంపై బి.వి.ఎస్.ప్రసాద్, ఘటంపై హరిబాబు చక్కని వాద్య సహకారాన్ని అందించారు. కళాకారులను ఉపద్రష్ట రామస్వామి శాస్త్రి ఘనంగా సత్కరించారు.

రాయపూడి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: జనసేన ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు జన్మదిన వేడుకలు అవనిగడ్డలోని ఆయన స్వగృహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు సింహాద్రి పవన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జనసేన కార్యకర్తలు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షులు తుంగల నరేష్, కమ్మిలి సాయి భార్గవ, చందన, కమ్మిలి వాసు పాల్గొన్నారు.

ఘంటసాలలో క్రైస్తవుల ర్యాలీ

ప్రజాశక్తి-ఘంటసాల: పాస్టర్ ప్రవీణ్ పగడాల మతికి నిరసనగా ఘంటసాల మండల పాస్టర్లు, విశ్వాసులు, క్రైస్తవులు ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ మంగళవారం చేపట్టారు. ఘంటసాల బ్యాంకు సెంటర్ నుంచి ర్యాలీగా బయలుదేరి నడుచుకుంటూ నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రవీణ్ మతికి గల కారణాలను ప్రభుత్వం వెల్లడించాలని, ఈ ఘటనకు సంబంధించి వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అనంతరం తహసీల్దార్ బి.విజయ ప్రసాద్, ఎస్.ఐ. కె.ప్రతాప్ రెడ్డి కి వినతి పత్రాలు అందించారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ పట్టణంలో రోజురోజుకి ట్రాఫిక్ పెరిగిపోతుందని ట్రాఫిక్ ను నియంత్రించడానికి సరైన చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ కమిటీ సమావేశాలు జరపాలని, గతంలో పాత బైపాస్ నుంచి వాహనాలను బయటికి పంపించే వాళ్లని, కొత్త బైపాస్ నుండి ఏలూరు రోడ్డు మీదగా కైకలూరు, మండవల్లి బస్సులు సిటీలోకి పంపిస్తున్నారన్నారు. ప్రస్తుతం పాత బైపాస్ నుండే రాకపోకలు జరుగుతూ ఉండటం వలన అక్కడున్న ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు కాబట్టి గతంలో ఎలా పంపించారో అలాగే పంపించాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. పామర్రు, గుడ్లవల్లేరు నుండి వచ్చే బస్సులకు ఐఎంఎ హాల్ ముందు రోడ్డును బాగు చేయాలని కోరుతున్నామన్నారు. కాబట్టి ఇప్పటికైనా ట్రాఫిక్ నియంత్రించాలని పట్నంలోని రోడ్లను బాగు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సిహెచ్ శివ నాగమల్లేశ్వరరావు, పి రజిని తదితరులు పాల్గొన్నారు.

ఎనికేపాడు వద్ద బుడమేరు అండర్ టన్నెల్‌ను విస్తరించాలి

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం): కృష్ణా తూర్పు డెల్టా పరిధిలోని ఏలూరు కాలువ ఆయకట్టు బుడమేరు ప్రధాన డ్రెయిన్ వల్ల వరదలతో మునిగిపోకుండా కాపాడటానికి ఎనికేపాడు అండర్ టన్నెల్ ను విస్తరించాలని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లు కొసరాజు రాంబాబు (బుద్ధవరం), కొమ్మారెడ్డి రాజేష్ (కాకులపాడు), యార్లగడ్డ రవిబాబు (గుడివాడ), డ్రైనేజి అసిస్టెంట్ ఇంజనీరు కె.శ్రీనివాస మూర్తిలతో కలిసి క్షేత్రస్థాయిలో ఎనికేపాడు గ్రామంలోని బుడమేరు 36 వ కి.మీ. ఏలూరు కాలువ కింద ఉన్న అండర్ టన్నెల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకష్ణారావు మాట్లాడుతూ ఎనికేపాడు దగ్గర వున్న అండర్ టన్నెల్ బ్రిటీష్ కాలంలో 11 ఖానాలతో 4300 క్యూసెక్కులు వరదనీరు వెళ్ళటానికి నిర్మించారని, దీనిని 22 ఖానాలు విస్తరించి 15 వేల క్యూసెక్కులు దిగువకు వరద నీరు

టన్నెల్‌ను పరిశీలిస్తున్న నాయకులు

వెళ్ళేలాగా చర్యలు తీసుకొనవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎనికేపాడు మాజీ సర్పంచ్ కోనేరు శివరామ కష్ణారావు (పెదబాబు), ఏలూరు కాలువ ఆయకట్టు ప్రముఖులు గోగం వెంకట బాలకోటేశ్వరరావు, ఉమ్మడి వెంకటేశ్వరరావు, గోగం శ్రీనివాసరావు, పటాపంచల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

ప్రజాశక్తి-ఘంటసాల: రామానగరం-కొడాలి రోడ్డుకు రూ.ఐదు కోట్లు మంజూరు అయినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మంగళవారం తెలిపారు. చల్లపల్లి మండలం రామానగరం నుంచి ఘంటసాల మండల పరిధిలోని దేవరకోట మీదుగా ఘంటసాల, కొడాలి వరకూ ఉన్న డబల్ లైన్ రోడ్డు దెబ్బతిని ఉన్న అన్ని చోట్ల నూతన తారురోడ్డు నిర్మించేందుకు ప్లాన్ స్కీమ్ నిధులు రూ.ఐదు కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామని చెప్పినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

భద్రాచలంకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఈ నెల ఆరో తేదీ శ్రీరామనవమిని పురస్కరించుకొని భద్రాచలంలో నిర్వహించే సీతారాముల కళ్యాణంను దర్శించుకునేందుకు వీలుగా 5వ తేదీన అవనిగడ్డ డిపో నుండి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. దివిసీమ పరిసర ప్రాంత గ్రామాల నుండి భక్తులు గ్రూపుగా భద్రాచలం వెళ్లదలచిన వారి కొరకు వారి గ్రామానికి బస్సును పంపనున్నట్లు చెప్పారు. భద్రాచలం పరిసర ప్రాంతాల్లో గల ఇతర ముఖ్య ప్రదేశాలను చూడదలుచుకునే వారికి కూడా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. యాత్రికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం 9959225466, 9963658630 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

తాగునీటికి ఇబ్బందుల్లేకుండా చూడాలి : మండలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: వేసవిలో తాగునీటి సరఫరాకు ఆటంకం లేకుండా చూడటంతో పాటు సమర్థవంతంగా పనిచేయాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. మంగళవారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో నియోజకవర్గ ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో సాగునీటి సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే పనులను గుర్తించి ప్రతిపాదనలు రూపొందించాలని కోరారు. పెదకళ్ళేపల్లి తాగునీటి పథకానికి మైక్రో ఫిల్టర్‌ల ఏర్పాటు చింతకాళ్లకు మందపాకల నుంచి అదనపు పైపులైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. దేవరకోటలో పైపులైన్ మార్చేందుకు ఎండకుదురులో పైపులైను విస్తరణకు ప్రతిపాదనలు ఇవ్వాలని కోరారు ఇంకా నియోజకవర్గంలో తక్షణ అవసరాలను గుర్తించి తన దష్టికి తీసుకురావాలని తెలిపారు. చల్లపల్లి నారాయణరావు నగర్ ఓ హెచ్ ఎస్ ఆర్ పథకం కోసం గురుకుల పాఠశాల వద్ద వేసిన

బోరుకు విద్యుత్ కనెక్షన్ కోసం మూడోవైరుకు ఆరు లక్షల అంచనా వేశారని టెండర్ ఎస్టిమేషన్లో రూ రెండు లక్షల మాత్రమే ఉన్న నేపథ్యంలో మిగిలిన అమౌంట్ 4 లక్షలు మ్యాచింగ్ గ్రాంట్ ఇప్పించాలని ఏఈ ఉగాది జగత్ కోరారు. ఈ సమావేశంలో డి ఈ ఈ పాలచర్ల సత్యనారాయణ ఘంటసాల ఏఈ మెండు సుగుణకుమారి చల్లపల్లి అవనిగడ్డ ఏఈలు భోగాది జగత్ నాగాయలంక కోడూరు ఏఈలు కేసన కిషోర్ బాబు మోపిదేవి ఏఈ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

పాస్టర్ మృతిపై సమగ్రంగా విచారించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఇటీవల అనుమానాస్పదంగా మృతిచెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్ మరణంపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ దివి తాలూకా ఐక్య క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. మంగళవారం పాస్టర్లు అవనిగడ్డ పురవీధులలో ర్యాలీ నిర్వహించి పాస్టర్ మరణంపై లిగ్గు తేల్చాలంటూ డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యేను కలసి వినతిపత్రం అందజేశారు. పాస్టర్ పగడాల ప్రవీణ్ మతిపై తమకు అనుమానాలు ఉన్నాయన్నారు. క్రైస్తవ సంఘాలకు వ్యతిరేకంగా సోషల్ మీడియా ద్వారా దూషణకు పాల్పడిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యేను కోరారు.

బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ: పులిగడ్డ జాతీయ రహదారిపై సోమవారం జరిగిన ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలను అవనిగడ్డ ఏరియా ఆసుపత్రిలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ మంగళవారం సందర్శించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. పులిగడ్డ ప్రమాద సంఘటన దురదృష్టకరమని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతిచెందటం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ చేపట్టాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): మచిలీపట్నం నగరంలో పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో మచిలీపట్నం నగరంలోని పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మచిలీపట్నం నియోజకవర్గంలో 205 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో నగరంలో 135 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు.అందులో ఒకే ఇంటి నెంబర్లో ఉన్న ఓటర్ల పేర్లు వివిధ పోలింగ్ కేంద్రాల్లో ఉన్నాయని వారందరిని ఒక చోటికి చేర్చాలని, ఇంటి నంబర్లు వరుసగా ఉండేలా ఓటర్ల జాబితా తయారు చేయాలని ఇటీవల జరిగిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో పార్టీల ప్రతినిధులు కోరడం జరిగిందన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు అందర్నీ కలిసికట్టుగా ప్రత్యేక దష్టి సారించి సరి చేయాలని ఆదేశించామన్నారు.ఆ ప్రకారం కొంతవరకు కంప్యూటర్ లో ఒకే ఇంటి నంబరు ఉన్నటువంటి ఓటర్లు పేర్లు వరుసగా ఒకే పోలింగ్ కేంద్రంలో వచ్చేటట్లు, ఇంటి నంబర్లు వరుసగా వచ్చేటట్లు కంప్యూటర్లో సిద్ధం చేశారని అదే భౌతికంగా కూడా ఉండేటట్లు సిద్ధం చేయాలన్నారు.

ఘనంగా 'ఉగాది - సమభావన' సాంస్కృతికోత్సవాలు

★ ఆకట్టుకున్న నృత్యాలు, ఏకపాత్రాభినయం
★ ఉగాది పురస్కారాలు ప్రదానం
★ దేశభక్తి, సినీ, అభ్యుదయ పాటల పోటీలు
★ 'మాగమ్యం' రూపకం, 'ఆడపిల్ల కలలు' నాటిక ప్రదర్శన

ప్రజాశక్తి - డెస్క్ : విజయవాడ రాఘవయ్య పార్కు సమీపంలోని బాలోత్సవం భవన్, ఎంబి విజ్ఞాన కేంద్రాల్లో 'ఉగాది - సమభావన' సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఎంబి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యాన ఆది, సోమవారాల్లో జరిగిన ఈ ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజున ఉగాది సమ్మేళనం, కోయి కోటేశ్వరరావు కవితా సంపుటి 'నాగస్వరం' పరిచయ సభ, రాజ్యాంగ శ్రవణం, దేశభక్తి, సినీ, అభ్యుదయ పాటల పోటీలు, ఏక పాత్రల పోటీలు నిర్వహించారు. అనంతరం ఎంబి విజ్ఞాన కేంద్రం చుక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియంలో అభ్యదయ సినీ సంగీత విభావరి, సమభావన పురస్కార సభ నిర్వహించారు. పి.ఉమామహేశ్వరపాత్రుడు, పి.హేమంత్ కుమార్, పద్మశ్రీ హేమంత్, గొనుగుంట శైలశ్రీ, సప్పా శివకుమార్, యల్లాజోస్యుల అనురాధ, మాగులూరి త్రినాథాచారికి ఉగాది పురస్కారాలను అందజేశారు. చివరగా జానపద నృత్యాలు, బాలల లఘు నాటికలు, 'మాగమ్యం' (భగత్‌సింగ్ స్ఫూర్తి) రూపకం, ఆడపిల్ల కలలు నాటిక ప్రదర్శించారు. మాగమ్య రూపకాన్ని కొండపల్లిలోని క్రాంతి హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించారు. అలాగే ఆడపిల్ల కలలు నాటికను విజయవాడ మాచవరంలోని పూలే అంబేద్కర్ ట్యూషన్ పాయింట్ వారు సమర్పించారు. ఐజాక్ న్యూటన్ (జాషువా సాంస్కృతిక వేదిక) ముగింపు వ్యాక్యాలు పలికారు. ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కవులు, కళాకారులు పాల్గొన్నారు. తమలోని నైపుణ్యాన్ని వేదికపై ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. సామాజిక అంశాలతోపాటు పూర్వపు రాజకీయాలకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు ఎంతో అలరించాయి. యువత, పెద్దలు అని తేడా లేకుండా ఆలపించిన గీతాలు ఆనందాన్ని పంచాయి. కవులు, రచయితలంతా నిర్వహించిన కవి కమ్మేళనం పలువురిని అలరించింది. కళాకారులు ప్రదర్శించిన ఏకపాత్రాభినయాలు... భళా అనిపించాయి. నాయకురాలు నాగమ్మ, జాషువా గబ్బిలం, భారతీయుడు వంటి పాత్రలకు కళాకారులు జీవం పోశారు. భారత దేశ గొప్పతాన్ని ప్రపంచానికి చాటేలా భారతీయుడి ఏకపాత్రాభినయం సాగింది. పల్నాడు నాయకురాలు నాగమ్మ పాత్రలో ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తున్న ఓ యువతి చేసిన ప్రదర్శన అబ్బుర పరచింది. గబ్బిలం నాటికలో ఓ పాత్రను ప్రదర్శించిన కళాకారులుడి ఆవేదన ఎంతో ఆకట్టుకుంది. తాము వివిధ హోదాలు, ఉద్యోగాల్లో ఉన్నా కళలపై ఉన్న ఆసక్తితో ఈ రంగంలో రాణిస్తున్నామని కళాకారులు తెలిపారు. దేశభక్తి, అభ్యుదయ గీతాలతో అనేక మంది కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. గాయకులు పాడిన పాటలు ఆలోచింప జేసేవిగా ఉన్నాయి. ఈ కార్యక్రమాల్లో గుండు నారాయణ, వొరప్రసాద్, జి.లక్ష్మీనరసయ్య, చెన్నుపాటి దివాకర్‌బాబు, ఎస్.పి.రామరాజు, పిన్నమనేని విజయ, అరసవల్లి సంధ్య, సంపర శ్రీనివాసరావు, సత్యాజీ, రావెళ్ల శ్రీనివాసరావు, బి.ఆర్.తులసీరావు, సిహెచ్.ఎల్.నరసింహారావు, కె.అశోక్ ఆనంద్, డాక్టర్ ఎ.సునీత, కాట్రగడ్డ స్వరూపరాణి, ఎ.సునీల్ కుమార్, వెలగపూడి వెంకటేశ్వరరావు, బాయన వెంకటరావు, రామిశెట్టి కొండలరావు, వి.మురళీమోహన్, జి.నటరాజు, జగన్, జి.వి.రంగారెడ్డి, అప్పన్న, సీతారాం, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే రెండోరోజున చుక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియంలో 'ప్రజాపాటకు నృత్య నీరాజనం' కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 'ప్రకృతి కావ్యం' అంశంపై ప్రజాకవి డాక్టర్ జయరాజు మాట్లాడారు. ప్రకృతి కావ్యంపై గానం చేస్తూ విజ్ఞానదాయకమైన చక్కటి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో పిల్లా ఉమామహేశ్వర పాత్రుడు, పిన్నమనేని మురళీకృష్ణ, గుండు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక సంబరాల దృశ్యాలు

మాట్లాడుతున్న ప్రజాకవి డాక్టర్ జయరాజు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.